ప్రశ్నించడం కోసం...?

RNI NO. TELTEL/2023/90455

# మన ప్రజాప్రతినిధి

తెలుగు దినపత్రిక

ప్రజా ప్రతినిధి NEWS టీ.వి

| సంపటి : 3 | సంచిక :330 | హైదరాబాద్ | బుధవారం | సెప్టెంబర్ 23 2026 | పేజీలు : 4 వేల : 2/ |
|---|---|---|---|---|---|

Published From:Telangana & Andrapradesh,Hyderabad & Vijayawada.Editar:G.Srinivas,epaper.manaprajaprathinidhi,com.

# అవినీతికి కేరాఫ్ అడ్రస్ గా మారిన... హైదరాబాద్ రవాణా శాఖ కార్యాలయం

**అవినీతికి 'కేరాఫ్ అడ్రస్'గా మారిన జాయింట్ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ & సెక్రెటరి రీజనల్ ట్రాన్స్పోర్ట్ అథారిటీ హైదరాబాద్ రవాణా శాఖ కార్యాలయం 'కోడ్' లేకుండా కదలని ఫైళ్లు.. కార్యాలయం చుట్టూ బ్రోకర్ల హవాహైదరాబాద్ రవాణా శాఖ కార్యాలయం ప్రభుత్వ నిబంధనలను పక్కనపెట్టి, రవాణా శాఖ (ఆర్టీఏ) కార్యాలయం అవినీతికి అడ్డాగా మారిందన్న తీవ్ర ఆరోపణలు వినిపిస్తున్నాయి.?ఈ కార్యాలయంలో జరుగుతున్న అక్రమాలు వెలుగులోకి వచ్చాయి.!'కోడ్' ఉంటేనే పని.. లేకుంటే ఫైల్ పక్కకు !ప్రతి ఫైల్‌కు ఒక కోడ్, ప్రతి పనికి ఒక రేటు అనే విధానం ఇక్కడ అమలులో ఉందని వాహనదారులు ఆరోపిస్తున్నారు.?**







(తెలంగాణ స్టేట్ బ్యూరో ప్రత్యేక కథనం రవాణా శాఖ కార్యాలయం హైదరాబాద్ ):మన ప్రజా ప్రతినిధి తెలుగు తెలుగు దినపత్రిక నిఘాలో భాగంగాదరఖాస్తు ముందు భాగంలోని వివరాలు చూడకుండా, వెనుక భాగంలో రాసిన 'కోడ్ నెంబర్' ఆధారంగానే ఫైలు భవిష్యత్తు ఆధారపడుతోందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.?సరైన కోడ్ ఉంటే పని చకచకా పూర్తవుతుందని, కోడ్ లేకపోతే ఎన్ని రోజులు తిరిగినా ఫలితం శూన్యమని, ఫైళ్ల కార్యాలయంలోనే మూలన పడిపోతున్నాయని బాధితులు చెబుతున్నారు.?ఇక్కడ కోడ్‌కు ఉన్న విలువ మనిషికి లేదు" అని వారు విమర్శిస్తున్నారు.!బ్రోకర్ చెప్పిందే వేదంఆర్టీఏ కార్యాలయానికి నేరుగా వెళ్లే దరఖాస్తుదారులను అధికారులు పట్టించుకోవడం లేదన్న ఆరోపణలు ఉన్నాయి. !"మీ బ్రోకర్ ఎవరు?" అని కౌంటర్ లో ఉద్యోగులు ప్రశ్నించి, ఆ బ్రోకర్ పేరును కోడ్ రూపంలో దరఖాస్తు వెనుక రాయాలని సూచిస్తున్నారని సమాచారం ? బ్రోకర్ లేకుండా వచ్చామని చెబితే దరఖాస్తును ఏదో ఒక కారణంతో పక్కన పెడుతున్నారని వాహనదారులు ఆరోపిస్తున్నారు.!నిబంధనలకు తూట్లు పొడుస్తున్నారా?డ్రైవింగ్ సరిగా రాకపోయినా, వాహనం లేకపోయినా సైతం టూ వీలర్, ఫోర్ వీలర్, హెవీ వెహికల్ లైసెన్సులు బ్రోకర్ల ద్వారా సులభంగా జారీ అవుతున్నాయన్న ఆరోపణలు ఉన్నాయి.! బ్రోకర్లు డిమాండ్ చేసిన ఫీజు చెల్లిస్తే నిబంధనలు పక్కన పెట్టి పనులు పూర్తి చేస్తున్నారని బాధితులు పేర్కొంటున్నారు.?అక్రమ వసూళ్లకు అడ్డారవాణా శాఖ కార్యాలయ పరిసరాల్లో ప్రైవేట్ వ్యక్తులను నియమించుకుని, వాహనాల ఇంజన్, ఛాయిస్ నంబర్లను పెన్సిల్‌తో రాసుకుంటూ అక్రమంగా పనులు చక్కబెడుతున్నారని ఆరోపణలు ఉన్నాయి.!డబ్బులు ఇస్తేనే పనులు త్వరగా పూర్తవుతాయన్నది బహిరంగ రహస్యంగా మారిందని సమాచారం.!'వాహన తనిఖీ' పేరుతో డాక్యుమెంట్లు లేవంటూ వాహనదారుల నుంచి డబ్బులు వసూలు చేస్తున్నారని, ఈ అక్రమ వసూళ్లు రోజుకు వేల రూపాయలకు చేరుతున్నాయని ప్రచారం జరుగుతోంది.!ఓవర్‌లోడ్ లారీలకు "మామూళ్లు"జిల్లాలో ఇసుక, గ్రానైట్ రవాణా చేసే లారీలు ఓవర్‌లోడ్‌తో తిరుగుతున్నా తనిఖీలు కేవలం పేరుకే పరిమితమవుతున్నాయని విమర్శలు ఉన్నాయి.!లారీ యజమానుల నుంచి నెలవారీ మామూళ్లు వసూళ్లు చేస్తున్నారన్న ఆరోపణలు అధికార వర్గాల్లోనే చర్చనీయాంశంగా మారాయి.!ఏళ్లు మారినా తీరు మారలేదు...ఒకే కార్యాలయంలో ఏళ్ల తరబడి పనిచేస్తున్న మరి కొందరు ఉద్యోగులు పాతుకుపోయి అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారని ఆరోపణలు ఉన్నాయి !జిల్లా రవాణా శాఖలో అధికారులు ( ఆర్టిఏ ) రీజనల్ ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్ (ఎ ఎమ్ వి ఐ) అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ (ఎం .వి .ఐ) మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్ల కనుసన్నల్లోనే ఈ వ్యవహారం సాగుతోందా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.సమగ్ర విచారణ జరపాలిఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు స్పందించి, ఏసీబీ, విజిలెన్స్ ఎన్ ఫోర్స్ మెంట్ అధికారులతో రవాణా శాఖ కార్యాలయంలోని అక్రమ వసూళ్లపై సమగ్ర విచారణ జరిపించి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని హైదరాబాద్ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. వేచి చూడండి అతి త్వరలో మీ ముందుకు మరో సంచలనాత్మక కథనంతో మీ మా మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రికలో





ప్రశ్నించడం కోసం...?

RNI NO. TELTEL/2023/90455

# మన ప్రజాప్రతినిధి

తెలుగు దినపత్రిక

ప్రజా ప్రతినిధి NEWS టీ.వి

| సంపుటి : 3 | సంచిక :330 | హైదరాబాద్ | బుధవారం | సెప్టెంబర్ 23 2026 | పేజీలు : 4 వేల : 2/ |
|---|---|---|---|---|---|

Published From:Telangana & Andrapradesh,Hyderabad & Vijayawada.Editar:G.Srinivas,epaper.manaprajaprathinidhi,com.

## స్మార్ట్ వ్యవసాయం వైపు రైతుల అడుగులు

- సాంకేతికతతో మారుతున్న వ్యవసాయ రంగం
- నీటి, ఎరువుల వినియోగంలో సమర్థత
- దిగుబడుల పెంపునకు ఆధునిక పద్ధతులు
- యువ రైతుల్లో పెరుగుతున్న ఆసక్తి

సెప్టెంబర్ 22 (మనప్రజాప్రతినిధి) వ్యవసాయ రంగంలో సాంకేతిక పరిజ్ఞానం వినియోగం వేగంగా పెరుగుతోంది. మారుతున్న వాతావరణ పరిస్థితులు, పెరుగుతున్న ఉత్పత్తి వ్యయాలు, కార్మికుల కొరత వంటి సవాళ్లను ఎదుర్కొనేందుకు రైతులు ఆధునిక పద్ధతుల వైపు అడుగులు వేస్తున్నారు. సంప్రదాయ సాగుతో పాటు సాంకేతిక ఆధారిత వ్యవసాయ విధానాలను అవలంబించడం ద్వారా తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు సాధించే అవకాశాలు పెరుగుతున్నాయి. దీంతో స్మార్ట్ వ్యవసాయం నేటి వ్యవసాయ రంగంలో ఒక కీలక మార్పుగా అవతరిస్తోంది. పంటల స్థితిని ఎప్పటికప్పుడు గమనించేందుకు ఆధునిక పరికరాలు రైతులకు అందుబాటులోకి వస్తున్నాయి. నేలలో తేమ స్థాయిని గుర్తించే పరికరాలు, వాతావరణ సమాచారాన్ని అందించే వ్యవస్థలు, పంటల పెరుగుదలను పరిశీలించే సాంకేతిక పద్ధతులు వ్యవసాయ నిర్వహణను మరింత సులభతరం చేస్తున్నాయి. దీంతో రైతులు అవసరమైన సమయంలోనే నీరు,



ఎరువులు అందించి ఖర్చులను తగ్గించుకోగలుగుతున్నారు. ప్రకృతి పరిస్థితులకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకునే సామర్థ్యం కూడా పెరుగుతోంది. నీటి వనరులు పరిమితంగా మారుతున్న నేపథ్యంలో స్మార్ట్ నీటిపారుదల విధానాలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. బిందు సేద్యం, తుంపర సేద్యం వంటి పద్ధతులు నీటి వృథాను గణనీయంగా తగ్గిస్తున్నాయి. సాంకేతిక పరికరాల సహాయంతో అవసరమైన

2

## రిమ్స్ అగ్నిప్రమాద ఘటనపై మంత్రి పరిశీలన

- శిశువుల ఆరోగ్య పరిస్థితిపై ఆరా
- కుటుంబ సభ్యులకు మంత్రి భరోసా
- భద్రతా చర్యలపై అధికారులతో సమీక్ష



2

## ఖమ్మం అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి

- అధికారులకు మంత్రి తుమ్మల ఆదేశాలు
- సాగునీరు, మౌలిక వసతులపై సమీక్ష
- రబీ ప్రణాళికను ముందుగానే సిద్ధం చేయాలి



2

## రామచందర్ రావు నిర్బంధంపై విమర్శలు

- జూరాల రైతులకు సంఘీభావం కోసం పర్యటన
- జడ్చర్ల వద్ద అడ్డుకున్న పోలీసులు
- బీజేపీ నేతల ఆగ్రహం వ్యక్తం



2

## నల్గొండలో డ్రైన్ యంత్రాల ప్రారంభోత్సవం

- మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభం
- పారిశుద్ధ్య నిర్వహణకు ఆధునిక వాహనాలు
- డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి ఊతం



2

## హంద్రీ-నీవా జలాలకు సీఎం జలహారతి

- కుప్పంలో రెండో రోజు సీఎం పర్యటన
- రిజర్వాయర్ నిర్మాణానికి శంకుస్థాపన
- అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన చంద్రబాబు





కుప్పం, సెప్టెంబర్ 22 (మనప్రజాప్రతినిధి) కుప్పం నియోజకవర్గంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రెండో రోజు పర్యటన కొనసాగించారు. ఈ సందర్భంగా గుండిశెట్టిపల్లె వద్ద హంద్రీ-నీవా జలాలకు జలహారతి ఇచ్చి ప్రత్యేక కార్యక్రమంలో

2

## పిఠాపురమే దేశానికి అభివృద్ధి నమూనా

- రూ.1,500 కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం
- మోడల్ నియోజకవర్గమే లక్ష్యమన్న పవన్
- మౌలిక వసతుల అభివృద్ధికి పెద్దపీట



పిఠాపురం, సెప్టెంబర్ 22 (మనప్రజాప్రతినిధి) పిఠాపురం నియోజకవర్గాన్ని దేశంలోనే మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

3

## 97 వేల మందికి తాగునీటి భరోసా

- నాగులాపల్లి పథకాన్ని ప్రారంభించిన పవన్
- రూ.10 కోట్లతో పునరుద్ధరణ పనులు పూర్తి
- నీటి నాణ్యతను స్వయంగా పరిశీలించిన ఉప ముఖ్యమంత్రి





పిఠాపురం, సెప్టెంబర్ 22 (మనప్రజాప్రతినిధి) ప్రజలందరికీ సురక్షితమైన, స్వచ్ఛమైన తాగునీరు అందించాలనే లక్ష్యంతో నాగులాపల్లి సమగ్ర రక్షిత మంచినీటి పథకాన్ని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రారంభించారు. జల్ జీవన్ మిషన్అమరజీవి జలధార నిధుల ద్వారా దాదాపు రూ.10 కోట్ల వ్యయంతో పునరుద్ధరించిన ఈ పథకం ద్వారా వేలాది కుటుంబాలకు తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభించనుంది. కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. నాగులాపల్లి ప్రాంతంలో తాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని పథకాన్ని ఆధునీకరించినట్లు అధికారులు తెలిపారు.

3

# స్మార్ట్ వ్యవసాయం వైపు రైతుల అడుగులు

మెదటి పేజీ తరువాయి



మేరకే నీటిని వినియోగించడం ద్వారా పంటల ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు నీటి వనరుల సంరక్షణ కూడా సాధ్యమవుతోంది. నీటి కొరతను ఎదుర్కొంటున్న ప్రాంతాల్లో ఈ విధానాలు రైతులకు ఎంతో ఉపయోగకరంగా మారుతున్నాయి. వ్యవసాయ యంత్రాల వినియోగం కూడా క్రమంగా పెరుగుతోంది. దున్నడం, విత్తనాలు వేయడం, పిచికారీ చేయడం, కోత కోయడం వంటి పనుల్లో ఆధునిక యంత్రాలు రైతుల శ్రమను తగ్గిస్తున్నాయి. తక్కువ సమయంలో ఎక్కువ పనిని పూర్తి చేయడం వల్ల ఉత్పాదకత పెరుగుతోంది. కార్మికుల కొరత ఉన్న పరిస్థితుల్లో యాంత్రీకరణ రైతులకు పెద్ద ఊరటనిస్తోంది. చిన్న రైతులకు కూడా ఈ సదుపాయాలు అందుబాటులోకి రావడం వ్యవసాయ రంగానికి సానుకూల పరిణామంగా మారుతోంది. వ్యవసాయ సమాచారాన్ని రైతుల చేతుల్లోకి తీసుకురావడంలో డిజిటల్ వేదికలు కీలక పాత్ర పోషిస్తున్నాయి. వాతావరణ అంచనాలు, మార్కెట్ ధరలు, పంటల సంరక్షణ సూచనలు, ప్రభుత్వ పథకాల సమాచారం వంటి అంశాలు రైతులకు వేగంగా చేరుతున్నాయి. దీనివల్ల మార్కెట్ పరిస్థితులను అంచనా వేసి పంటల ఎంపికలో రైతులు మెరుగైన నిర్ణయాలు తీసుకోగలుగుతున్నారు. సమాచార ఆధారిత వ్యవసాయం ద్వారా నష్టాలను తగ్గించే అవకాశాలు కూడా పెరుగుతున్నాయి. వ్యవసాయ రంగంలో చోటుచేసుకుంటున్న ఈ మార్పులు భవిష్యత్తులో ఆహార భద్రతను బలోపేతం చేయడంలో కీలక పాత్ర పోషించనున్నాయి. సాంకేతికతను సమర్థవంతంగా వినియోగిస్తూ ప్రకృతి వనరులను సంరక్షించే దిశగా రైతులు ముందుకు సాగడం శుభపరిణామం. ప్రభుత్వాలు, పరిశోధనా సంస్థలు, రైతు సంఘాలు కలిసి ఆధునిక వ్యవసాయ పద్ధతులను మరింత విస్తరింపజేస్తే వ్యవసాయ రంగం మరింత బలోపేతమవుతుంది. స్మార్ట్ వ్యవసాయం వైపు రైతుల అడుగులు గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు కొత్త బలాన్ని అందించే మార్గంగా నిలుస్తున్నాయి.

# రిమ్స్ అగ్నిప్రమాద ఘటనపై మంత్రి పరిశీలన

మెదటి పేజీ తరువాయి



ఆదిలాబాద్, సెప్టెంబర్ 22 (మనప్రజాప్రతినిధి): ఆదిలాబాద్ రిమ్స్ ఆసుపత్రిలోని ప్రత్యేక నవజాత శిశు సంరక్షణ విభాగం (ఎస్ఎన్సీయూ)లో సోమవారం రాత్రి చోటుచేసుకున్న అగ్నిప్రమాదం నేపథ్యంలో రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజా నర్సింహ మంగళవారం ఆసుపత్రిని సందర్శించారు. ఘటన అనంతరం చేపట్టిన సహాయక చర్యలు, శిశువుల తరలింపు ప్రక్రియ, ప్రస్తుత పరిస్థితులపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. అగ్నిప్రమాదం సంభవించిన వెంటనే ఎస్ఎన్సీయూలో చికిత్స పొందుతున్న శిశువులను సురక్షితంగా ఇతర వార్డులకు తరలించిన విధానాన్ని మంత్రి పరిశీలించారు. అత్యవసర పరిస్థితుల్లో వైద్య సిబ్బంది, అధికారులు సమన్వయంతో వ్యవహరించిన తీరును తెలుసుకున్నారు. శిశువుల భద్రతకు తీసుకున్న చర్యలపై వివరాలు సేకరించారు.ప్రస్తుతం చికిత్స పొందుతున్న శిశువులు, చిన్నారుల ఆరోగ్య పరిస్థితిపై వైద్యులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. వారికి అత్యుత్తమ వైద్య సేవలు అందించాలని, ప్రతి చిన్నారి ఆరోగ్య పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించాలని వైద్య బృందాన్ని ఆదేశించారు. అవసరమైతే అదనపు వైద్య సదుపాయాలు కూడా కల్పించాలని సూచించారు. అగ్నిప్రమాదంతో ఆందోళనకు గురైన చిన్నారుల కుటుంబ సభ్యులను మంత్రి పరామర్శించారు. ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని వారికి భరోసా కల్పించారు. శిశువుల ఆరోగ్యం, భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.ఆసుపత్రిలోని అగ్నిమాపక భద్రతా ఏర్పాట్లు, అత్యవసర పరిస్థితుల్లో అమలు చేసిన విధానాలను మంత్రి పరిశీలించారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, భద్రతా ప్రమాణాలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఆసుపత్రుల్లో భద్రతా వ్యవస్థలను మరింత బలోపేతం చేయాల్సిన అవసరాన్ని నొక్కిచెప్పారు. ఈ సమావేశంలో స్థానిక ఎమ్మెల్యే పాయల్ శంకర్, ఆరోగ్యశాఖ ముఖ్య కార్యదర్శి క్రిస్టినా జెడ్ చొంగ్తు, జిల్లా కలెక్టర్ రాజర్షి షా, జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, రిమ్స్ డైరెక్టర్ జైసింగ్ రాథోడ్ తదితర అధికారులు పాల్గొన్నారు. శిశువుల ఆరోగ్యం, భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామని మంత్రి దామోదర్ రాజా నర్సింహ స్పష్టం చేశారు.

# ఖమ్మం అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి

మెదటి పేజీ తరువాయి




ఖమ్మం, సెప్టెంబర్ 22 (మనప్రజాప్రతినిధి) ఖమ్మం నియోజకవర్గంలో కొనసాగుతున్న వివిధ అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు త్వరగా అందుబాటులోకి తీసుకురావాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత–జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. ఖమ్మం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్, పోలీసు కమిషనర్ సునీల్ దత్‌లతో కలిసి సంబంధిత శాఖల అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన అభివృద్ధి పనుల పురోగతిని పరిశీలించారు. మంచుకొండ ఎత్తిపోతల పథకం పరిధిలోని అన్ని చెరువులను నింపేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. బుగ్గవాగు ఎత్తిపోతల పథకం పనులను తక్షణమే ప్రారంభించి, బుగ్గవాగు నీటిని గ్రావిటీ ద్వారా కాలువలకు అందించే అవకాశాలను పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. పనుల పురోగతిపై ఎప్పటికప్పుడు జిల్లా కలెక్టర్‌కు నివేదికలు అందించాలని స్పష్టం చేశారు.మున్నేరు రక్షణ గోడ నిర్మాణానికి సంబంధించిన భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని మంత్రి ఆదేశించారు. డ్రైనేజీ డిజైన్లు, పునరావాస ప్యాకేజీ ప్రణాళికలను త్వరగా ఖరారు చేసి వచ్చే వర్షాకాలానికి ముందే పనులు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. సాగునీరు, తాగునీటి నిర్వహణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, ఒక్క ఎకరం పంట కూడా ఎండిపోకుండా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని పేర్కొన్నారు. త్రాగునీటి సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని మంత్రి అధికారులను ఆదేశించారు. నీటి విడుదల సమయాలను ప్రజలకు ముందుగానే తెలియజేయాలని, లీకేజీల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. అవసరమైతే నాగార్జునసాగర్ ప్రాజెక్టు డెడ్ స్టోరేజీ నుంచి కూడా నీటిని ఎత్తిపోసుకునే అవకాశాలను పరిశీలించాలని తెలిపారు.ఖమ్మం నగరంలో కేబుల్ బ్రిడ్జి, రహదారుల విస్తరణ, మెడికల్ కళాశాల హాస్టల్, పరిపాలన భవన నిర్మాణ పనులను వేగవంతం చేయాలని మంత్రి ఆదేశించారు. అక్టోబర్ నెల నుంచి అన్ని మంజూరైన పనులు ప్రారంభమయ్యేలా సెప్టెంబర్ చివరి నాటికి టెండర్లు, ఇతర ప్రక్రియలను పూర్తి చేయాలని సూచించారు. రహదారులపై ఆక్రమణలను తొలగించి ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించాలని తెలిపారు. వచ్చే రబీ సీజన్‌కు ఇప్పటి నుంచే ప్రత్యామ్నాయ పంటల ప్రణాళిక సిద్ధం చేయాలని వ్యవసాయ శాఖ అధికారులకు మంత్రి సూచించారు. నీటి లభ్యత, భూగర్భ జలాలు, విద్యుత్ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని వరి సాగును తగ్గించి ఇతర పంటలను ప్రోత్సహించాలని చెప్పారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, వెలుగుమట్ల కాలనీ అభివృద్ధి, సోలార్ రూఫ్‌టాప్ ఏర్పాటు, విద్యుత్ మౌలిక వసతుల విస్తరణ వంటి పనులను కూడా నిర్దేశిత గడువులో పూర్తి చేయాలని అధికారులకు స్పష్టం చేశారు.

# రామచందర్ రావు నిర్బంధంపై విమర్శలు


మెదటి పేజీ తరువాయి



హైదరాబాద్, సెప్టెంబర్ 22 (మనప్రజాప్రతినిధి) జూరాల ప్రాజెక్టు వద్ద నీటి సమస్యపై ఆందోళన చేస్తున్న రైతులకు సంఘీభావం తెలిపేందుకు వెళు తున్న తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచందర్ రావును జడ్చర్ల వద్ద పోలీసులు అడ్డుకుని అదుపులోకి తీసుకున్న ఘటన రాజకీయ చర్చకు దారితీసింది. ఈ చర్యపై బీజేపీ నాయకులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ ప్రభుత్వ వైఖరిని విమర్శించారు. బీజేపీ నాయకుల ప్రకారం, జూరాల ప్రాజెక్టు పరిధిలో నీటి కొరత కారణంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతులను పరామర్శించి వారి సమస్యలు తెలుసుకునేందుకు రామచందర్ రావు పర్యటన చేపట్టారు. అయితే మార్గమధ్యంలోనే పోలీసులు అడ్డుకుని ముందుకు వెళ్లకుండా నిరోధించినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి.ఈ ఘటనపై స్పందించిన బీజేపీ నేతలు రైతుల సమస్యలను తెలుసుకునేందుకు వెళ్తున్న ప్రతిపక్ష నాయకుడిని అడ్డుకోవడం సరైంది కాదని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజా సమస్యలపై స్పందించే హక్కు ప్రతి రాజకీయ పార్టీకి ఉంటుందని అభిప్రాయపడ్డారు. ఈ చర్య అప్రజాస్వామికమని ఆరోపించారు. జూరాల ప్రాంత రైతులు సాగునీటి సమస్యలపై ఆందోళన వ్యక్తం చేస్తున్న నేపథ్యంలో ఈ పరిణామం చోటుచేసుకుంది. ప్రాజెక్టులో నీటి లభ్యత, సాగునీటి పంపిణీ, రైతుల అవసరాలు వంటి అంశాలపై ఇప్పటికే వివిధ వర్గాలు తమ అభిప్రాయాలను వెల్లడిస్తున్నాయి. రైతుల సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు అవసరమని స్థానికులు కోరుతున్నారు.రైతుల పక్షాన తాము నిలబడతామని బీజేపీ నాయకులు స్పష్టం చేశారు. అన్నదాతల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లేందుకు ఉద్యమాలు, నిరసనలు కొనసాగిస్తామని పేర్కొన్నారు. రైతుల ప్రయోజనాలకు సంబంధించిన అంశాల్లో వెనక్కి తగ్గబోమని తెలిపారు. ఈ ఘటనపై అధికారుల నుంచి అధికారిక వివరాలు వెలువడాల్సి ఉంది. జూరాల ప్రాంతంలో నీటి సమస్యలు, రైతుల ఆందోళనలు, రాజకీయ పార్టీల స్పందనల మధ్య ఈ అంశం ప్రాధాన్యం సంతరించుకుంది. పరిస్థితిని అధికారులు, ప్రజాప్రతినిధులు పరిశీలిస్తున్నట్లు సమాచారం.

# నల్గొండలో డ్రైన్ యంత్రాల ప్రారంభోత్సవం

మెదటి పేజీ తరువాయి



నల్గొండ, సెప్టెంబర్ 22 (మనప్రజాప్రతినిధి) నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పారిశుద్ధ్య నిర్వహణను మరింత బలోపేతం చేసే దిశగా నూతనంగా కొనుగోలు చేసిన మూడు డ్రైన్ క్లీనింగ్ మిషన్ వాహనాలను మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ప్రారంభించారు. నగరంలో డ్రైనేజీ వ్యవస్థ నిర్వహణను ఆధునికీకరించేందుకు ఈ వాహనాలు ఉపయోగపడనున్నాయి. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పట్టణ ప్రాంతాల్లో పారిశు ద్ధ్య నిర్వహణకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన ఈ యంత్రాలు అందుబాటులోకి రావడంతో డ్రైనేజీ వ్యవస్థలో తలెత్తే సమస్యలను వేగంగా గుర్తించి పరిష్కరించే అవకాశం కలుగుతుందని తెలిపారు.నగరంలోని కాలువలు, డ్రైనేజీ మార్గాల్లో పేరుకుపోయే వ్యర్థాలను తొలగించడంలో ఈ వాహనాలు కీలక పాత్ర పోషిస్తాయని మంత్రి పేర్కొన్నారు. మానవ శ్రమను తగ్గిస్తూ పనులను సమర్థవంతంగా నిర్వహించేందుకు వీటివల్ల వీలు కలుగుతుందని చెప్పారు. పారిశుద్ధ్య నిర్వహణలో సాంకేతికతను వినియోగించడం ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి వివరించారు. నగర అభివృద్ధిలో పరిశుభ్రత ముఖ్యమైన అంశమని, ఈ దిశగా అవసరమైన అన్ని చర్యలు చేపడుతున్నామని తెలిపారు.ఈ వాహనాల ద్వారా డ్రైనేజీ సమస్యల పరిష్కారం మరింత వేగవంతం అవుతుందని అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు. వర్షాకాలంలో తలెత్తే నీటి నిల్వలు, కాలువల మూసుకుపోవడం వంటి సమస్యలను తగ్గించడంలో కూడా ఇవి ఉపయోగపడనున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి, కలెక్టర్ చంద్రశేఖర్, పలువురు కార్పొరేటర్లు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు. నగర పారిశుద్ధ్య వ్యవస్థను మరింత సమర్థవంతంగా తీర్చిదిద్దేందుకు సమిష్టిగా కృషి చేస్తామని వారు తెలిపారు.

# హంద్రీ–నీవా జలాలకు సీఎం జలహారతి

మెదటి పేజీ తరువాయి



పాల్గొన్నారు. స్థానిక ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. హంద్రీ–నీవా జలాలు కుప్పం ప్రాంత ప్రజలకు సాగు, తాగునీటి అవసరాల పరంగా ఎంతో కీలకమని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. నీటి వనరుల అభివృద్ధి ద్వారా ప్రాంతీయ అభివృద్ధికి మరింత ఊతం లభిస్తుందని తెలిపారు. జలహారతి కార్యక్రమం సందర్భంగా ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు.అనంతరం బీరగానిపల్లె వద్ద ప్రతిపాదిత రిజర్వాయర్ నిర్మాణానికి సంబంధించిన శంకుస్థాపన శిలాఫలకాన్ని ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే ప్రాంతంలోని రైతులకు సాగునీటి సౌకర్యాలు మరింత మెరుగుపడటంతో పాటు నీటి నిల్వ సామర్థ్యం పెరుగుతుందని అధికారులు వివరించారు. రిజర్వాయర్ నిర్మాణం ద్వారా భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని నీటి వనరుల నిర్వహణకు బలమైన పునాది ఏర్పడుతుందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతుల అభివృద్ధి పనులను ప్రభుత్వం ప్రాధాన్యంగా చేపడుతోందని తెలిపారు.కుప్పం నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికతో ముందుకు సాగుతోందని చంద్రబాబు చెప్పారు. సాగునీరు, తాగునీరు, రహదారులు, విద్య, వైద్యం వంటి రంగాల్లో సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా కార్యక్రమాలు అమలు చేస్తున్నామని వివరించారు. ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు. అభివృద్ధి పనులు నిర్ణీత గడువులో పూర్తయ్యేలా అధికారులు కృషి చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. కుప్పం అభివృద్ధికి అవసరమైన అన్ని చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు

# 97 వేల మందికి తాగునీటి భరోసా




ఉప ముఖ్యమంత్రి ప్రత్యేక చొరవతో పనులు వేగవంతంగా పూర్తి కావడంతో పథకాన్ని ప్రజలకు అంకితం చేసినట్లు పేర్కొన్నారు. ఈ పథకం ద్వారా 52 ఆవాసాల్లో నివసిస్తున్న దాదాపు 97 వేల మందికి నాణ్యమైన తాగునీరు అందుబాటులోకి రానుంది. కార్యక్రమం సందర్భంగా పవన్ కళ్యాణ్ కొత్తగా నిర్మించిన మౌలిక సదుపాయాలను పరిశీలించారు. నీటి శుద్ధి ప్రక్రియ, నిల్వ వ్యవస్థలు, పంపిణీ విధానాలపై అధికారుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. తాగునీటి సరఫరాలో ఎలాంటి అంతరాయాలు లేకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. నీటి నాణ్యత విషయంలో రాజీ పడొద్దని ఉప ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ప్రజలకు అందించే నీరు పూర్తిగా సురక్షితంగా ఉండేలా నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. నీటి సరఫరా వ్యవస్థలను క్రమం తప్పకుండా తనిఖీ చేస్తూ లోపాలు తలెత్తకుండా చూడాలని అధికారులకు సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ స్వయంగా నీటి నమూనాలను పరిశీలించి నాణ్యత పరీక్ష నిర్వహించారు. తాగునీటి ప్రాజెక్టులు ప్రజల ఆరోగ్యానికి నేరుగా సంబంధం కలిగి ఉన్నందున నాణ్యత ప్రమాణాలను ఖచ్చితంగా పాటించాలని పేర్కొన్నారు. ప్రతి ఇంటికి స్వచ్ఛమైన తాగునీరు అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. నాగులాపల్లి సమగ్ర రక్షిత మంచినీటి పథకం ప్రారంభంతో పరిసర ప్రాంత ప్రజలకు తాగునీటి కష్టాలు గణనీయంగా తగ్గనున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని అధికారులు తెలిపారు. భవిష్యత్తులో కూడా తాగునీటి రంగంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టనున్నట్లు వెల్లడించారు.

# పిఠాపురమే దేశానికి అభివృద్ధి నమూనా




స్పష్టం చేశారు. ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని పేర్కొన్నారు. పిఠాపురం ఆర్ఆర్‌బీహెచ్ఆర్ కళాశాల మైదానంలో నిర్వహించిన రూ.1,500 కోట్ల విలువైన అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనల సభలో ఆయన పాల్గొని ప్రసంగించారు. పిఠాపురం ప్రజలు ఇచ్చిన విజయాన్ని అభివృద్ధి రూపంలో తిరిగి అందించడమే తన బాధ్యతగా భావిస్తున్నట్లు తెలిపారు. పిఠాపురం అభివృద్ధికి రహదారులు, తాగునీరు, పారిశుధ్యం, విద్య, వైద్యం వంటి కీలక రంగాలకు ప్రాధాన్యం ఇస్తున్నామని పవన్ కళ్యాణ్ చెప్పారు. ఇప్పటికే రహదారుల నిర్మాణానికి రూ.200 కోట్లకు పైగా వ్యయం చేసి 600కు పైగా సీసీ, బీటీ రహదారులను పూర్తి చేశామని వెల్లడించారు. తాజాగా మరో 202 రహదారులను ప్రజలకు అంకితం చేసినట్లు తెలిపారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో కలిపి రూ.470 కోట్లకు పైగా వ్యయంతో తాగునీటి పథకాలు అమలు చేస్తున్నామని, వేలాది కుటుంబాలకు స్వచ్ఛమైన తాగునీరు అందేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ఆరోగ్య రంగ అభివృద్ధికి కూడా ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని పవన్ కళ్యాణ్ వివరించారు. రూ.34 కోట్లతో 100 పడకల ప్రాంతీయ ఆసుపత్రిని అభివృద్ధి చేస్తున్నామని, పనులు ఇప్పటికే సగానికి పైగా పూర్తయ్యాయని చెప్పారు. యు.కొత్తపల్లి, చేబ్రోలులో ఆరోగ్య కేంద్రాలు ఏర్పాటు చేయడంతో పాటు రూ.7 కోట్లతో 26 కొత్త ఆరోగ్య కేంద్రాల నిర్మాణం చేపడుతున్నామని తెలిపారు. అలాగే కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రిలో క్యాన్సర్ చికిత్సకు అవసరమైన ఆధునిక సదుపాయాల కోసం రూ.45 కోట్లతో ప్రత్యేక పనులు చేపడుతున్నట్లు వెల్లడించారు. పట్టణ పారిశుధ్య సమస్యలకు శాశ్వత పరిష్కారం లక్ష్యంగా రూ.225 కోట్లతో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నామని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. రోజుకు 72 లక్షల లీటర్ల సామర్థ్యంతో రెండు మురుగునీటి శుద్ధి కేంద్రాలు, చెత్త నిర్వహణ కేంద్రాలు, ప్రజా మరుగుదొడ్లు నిర్మిస్తున్నామని చెప్పారు. పిఠాపురం ఆధ్యాత్మిక ప్రాధాన్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఆలయాల అభివృద్ధి, కోనేరు పునరుద్ధరణ, భజన మందిరాల నిర్మాణం వంటి కార్యక్రమాలను కూడా చేపడుతున్నామని వివరించారు. ఉప్పాడ తీర ప్రాంత ప్రజలు ఎన్నాళ్లుగానో ఎదురుచూస్తున్న సముద్రపు కోత సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు రూ.323 కోట్లతో రక్షణ గోడ నిర్మాణానికి కేంద్ర అనుమతులు సాధించామని పవన్ కళ్యాణ్ వెల్లడించారు. ఐఐటీ మద్రాస్ సాంకేతిక అధ్యయనాలు పూర్తి చేసిందని, త్వరలో నిర్మాణ పనులు ప్రారంభమవుతాయని తెలిపారు. అలాగే రూ.118 కోట్లతో రోడ్ ఓవర్ బ్రిడ్జి, రూ.100 కోట్లతో ఆయుష్ వైద్య కళాశాల, రూ.37 కోట్లతో పిఠాపురం రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులు చేపడుతున్నామని పేర్కొన్నారు. వచ్చే మూడు, నాలుగు నెలల్లో పిఠాపురంలో తన శాశ్వత క్యాంపు కార్యాలయాన్ని ఏర్పాటు చేస్తామని పవన్ కళ్యాణ్ ప్రకటించారు. ప్రజలకు మరింత అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. పిఠాపురం అభివృద్ధికి సహకరిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు కృతజ్ఞతలు తెలిపారు. పిఠాపురం అభివృద్ధి ప్రతి ఇంటిలో కనిపించే వరకు, ప్రతి కుటుంబం ముందుకు సాగే వరకు తన ప్రయాణం ఆగదని స్పష్టం చేశారు.

## సిరిసిల్ల పదవ వార్డులో ఘనంగా 'మన అంగన్‌వాడీ – మన బాధ్యత'
## అంగన్‌వాడీ నిర్వహణ కమిటీల [ ఏం సియస్] ఏర్పాటు చేసిన కౌన్సిలర్ బొల్గం వైష్ణవి






మనప్రజాప్రతినిధి/రాజన్న సిరిసిల్ల సెప్టెంబర్ ,22:సిరిసిల్ల పురపాలక సంఘం 10వ వార్డులో 9వ జాతీయ పోషణ్ మాస ఉత్సవాలలో భాగంగా 'మన అంగన్‌వాడీ – మన బాధ్యత' కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక కౌన్సిలర్ శ్రీమతి బొల్గం వైష్ణవి నాగరాజు గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై, చిన్న బోనాల మరియు ముష్టిపల్లి అంగన్‌వాడీ కేంద్రాల్లో 'అంగన్‌వాడీ నిర్వహణ కమిటీల' ను ప్రారంభించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ.. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా గర్భిణులు, బాలింతలు మరియు చిన్నారులకు సకాలంలో నాణ్యమైన పౌష్టికాహారాన్ని అందించాలని ఆదేశించారు. నూతనంగా ఏర్పాటైన కమిటీలు కేంద్రాల పనితీరును, ఆహార పంపిణీని నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. అనంతరం తల్లిపాల విశిష్టతపై మహిళలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం సుజాత, వార్డు ఆఫీసర్ దేవరాజు, అంగన్‌వాడీ టీచర్లు ఎ. పుష్పలత, వి. బాబెంద్ర, ఆశా వర్కర్లు, ఆర్పీలు, వార్డు పరిధిలోని గర్భిణులు మరియు బాలింతలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్‌లు పంపిణీ చేసిన,చెరుకు చెరుకు శ్రీనివాస్ రెడ్డి



చేగుంట సెప్టెంబర్ 22:చేగుంట మండలం చందాయిపేట గ్రామంలో ప్రభుత్వ పాఠశాల, ప్రధానోపాధ్యాయు రాలు ఊర్మిళ, అధ్యక్షతన, సర్పంచ్ తాలూకా సాయిబాబా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన, 150విద్యార్థిని, విద్యార్థులకు,గ్రామ నివాసి అయ్యంగల్ల సత్యనారాయణ తన సొంత నిధులతో విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్‌లను,చెరుకు శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు. తదనంతరం విజయసేన యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన ప్రసాద వితరణ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా అయ్యంగల్ల సత్యనారాయణ ఆయన సేవా కార్యక్రమాల నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో చేగుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్‌కుమార్, చందాయిపేట గ్రామ సర్పంచ్ మహేశ్వరి సాయిబాబా,ఉప సర్పంచ్ నగేష్ గుప్తా,జిల్లా కాంగ్రెస్ నాయకులు,వివిధ గ్రామాల సర్పంచులు, ఏఎంసీ డైరెక్టర్లు, మండల కాంగ్రెస్ పార్టీ కమిటీ సభ్యులు, ఉపసర్పంచులు, మండల యూత్ కాంగ్రెస్ నాయకులు, గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## అన్నదాన కార్యక్రమం లో పాల్గొన్న చెరుకు శ్రీనివాస్ రెడ్డి



మన ప్రజ ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట సెప్టెంబర్ 22: చేగుంట మండలం చందాయిపేట్ విజయసేన యూత్ ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన గణనాథుడి సన్నిధిలో గ్రామ నివాసి అయ్యంగల్ల సత్యనారాయణ నిర్వహించిన మంగళవారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమాన్ని దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా భక్తిశ్రద్ధలతో పాటు పేదలకు, భక్తులకు అన్నదానం చేయడం ఎంతో పుణ్యప్రదమైన కార్యమని కొనియాడారు. చిన్నారులు ఇలాంటి సేవా కార్యక్రమాల్లో ముందుండడం అభినందనీయమన్నారు.. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు,సర్పంచ్ తాలూకా మహేశ్వరీ సాయిబాబా, ఉపసర్పంచ్ నగేష్ గుప్తా, స్వామి గౌడ్, నర్సిములు, శోభన్,. గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా కుంకుమ మార్చిన పూజలు



(మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక టేక్మాల్): టేక్మాల్ మండల పరిధిలోని ఎల్లుపేట గ్రామంలో శ్రీ సిద్ధి వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా భగత్ సింగ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వినాయక నవరాత్రి ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా మంగళవారం మహిళలు ప్రత్యేక సామూహిక కుంకుమ పూజ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం విఘ్నేశ్వరుని దర్శించుకుని, ప్రజలందరు ఆయురారోగ్యాలతో , సుఖసంతోషాలతో , శాంతి, శ్రేయస్సు కలగాలని ప్రార్థించారు. భగత్ సింగ్ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు షేక్ మహబూబ్ ఆధ్వర్యంలో లక్కీ డ్రా ద్వారా మొదటి బహుమతి గాను 5కిలోల లడ్డూను రెండవ బహుమతిగాను ఎలక్ట్రిక్ స్కూటీ ఇవ్వడం జరుగుతుందని,తెలిపారు. ఈ బహుమతులకు అందుకోవడానికి భక్తులు 400 రూపాయలు ఒక టోకెన్ గాను చెల్లించి తమ అదృష్టాన్ని వరహించుకోనున్నారు. వినాయక మండపం వద్ద భక్తుల పూజలు, మంత్రోచ్చారణలతో ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకుంది. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన కుంకుమ పూజ కార్యక్రమం ఉత్సాహంగా సాగింది. ఈ కార్యక్రమంలో భగత్ సింగ్ యూత్ సభ్యులు, సాయిరాం, మల్లేష్, నరేష్ గౌడ్, మల్లేశం, ప్రశాంత్ గౌడ్, హనుమంతు, విష్ణు, గురుమూర్తి, కుమార్, రాజు, దుర్గేష్, శ్రీకాంత్, అరవింద్, సంగమేష్, బీరప్ప, తదితరులు ఉన్నారు.

# రక్తదానం ప్రాణదానంతో సమానం



భీమవరం సెప్టెంబర్ 22 మన ప్రజాప్రతినిధి న్యూస్ రిపోర్టర్: భీమవరం రక్తదానం ప్రాణదానంతో సమానమని, ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. భీమవరం మెంటేవారి తోటలో వినాయక చవితి వేడుకల్లో భాగంగా శ్రీబాలా గణేష్ యూత్, శ్రీబాలా గణేష్ సేవాదళ్ ఆధర్యంలో రెడ్ క్రాస్ సొసైటీ సహకారంతో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే అంజిబాబు రక్తదాన శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. మరొకరికి ప్రాణం పోసే గుణం ఒక్క రక్తదానానికి మాత్రమే ఉందని, రక్తదానం ప్రాణదానంతో సమానమని అన్నారు. రక్తదానం అనేది కేవలం ఒక కార్యక్రమం కాదని, అది ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని, ప్రతిఒక్కరూ ఏడాదికి కనీసం రెండు లేదా మూడు సార్లు రక్తదానం చేయవచ్చని ఎమ్మెల్యే అంజిబాబు అన్నారు. రక్తదానం చేయడానికి యువత ముందుకు రావడం అభినందనీయమని, మన రక్తంలో ప్రతి బొట్టు మరొకరి జీవితంలో వెలుగులు నింపగలదని అన్నారు. అత్యవసర పరిస్థితుల్లో రక్తం అందుబాటులో లేకపోవడం వల్ల అనేక కుటుంబాలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని, రక్తాన్ని కృత్రిమంగా తయారు చేయడం సాధ్యం కాదని, రక్తదాతల ద్వారా మాత్రమే సేకరించి అవసరమైన వారికి అందించగలమని ఎమ్మెల్యే అంజిబాబు అన్నారు. అనంతరం పెద్ద సంఖ్యలో యువత రక్తదానం చేశారు. కార్యక్రమంలో యూత్ సభ్యులు, మెంటేవారి తోట సభ్యులు, ప్రముఖులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, వీర మహిళలు, తెలుగు మహిళలు పాల్గొన్నారు.

# నరసాపురం లో "ఇంటింటికి మీ నాయకర్



నరసాపురం సెప్టెంబర్ 22మన ప్రజా ప్రతినిధి: మంగళవారంనరసాపురం పట్టణం 17,18 వ వార్డులో రాష్ట్ర ప్రభుత్వ విప్, శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ 'ఇంటింటికి మీ నాయకర్' కార్యక్రమంలో భాగంగా క్షేత్రస్థాయి పర్యటన చేపట్టారు. ప్రతి గడపకూ వెళ్లి ప్రజల సాధకబాధకాలను స్వయంగా ఆలకించారు. క్షేత్రస్థాయి సమస్యల పరిష్కారంలో ఎలాంటి జాప్యం.తగదని, పెండింగ్ పనులను తక్షణమే పూర్తి చేయాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

# సిరిసిల్ల ఆర్టీసీ డీఎంగా భరత్ కుమార్ బాధ్యతల స్వీకరణ మర్యాదపూర్వకంగా కలిసిన బీఆర్ఎస్వీ నాయకులు



మనప్రజాప్రతినిధి/రాజన్నసిరిసిల్లసెప్టెంబర్, 22:సిరిసిల్ల ఆర్టీసీ డిపో మేనేజర్ (డీఎం)గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన భరత్ కుమార్‌ను బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు కంచర్ల రవి గౌడ్ ఈరోజు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు పాఠశాలలు, కళాశాలలకు వెళ్లే సమయంలో ఎదుర్కొంటున్న తీవ్ర బస్సు కొరత, రవాణా సమస్యలను డీఎం దృష్టికి తీసుకెళ్లారు. విద్యార్థుల చదువులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, వారు ప్రయాణించే ముఖ్యమైన రూట్లలో తగినన్ని బస్సులను అందుబాటులో ఉంచాలని విజ్ఞప్తి చేశారు. విద్యార్థుల సమస్యలపై ఆర్టీసీ అధికారులు ప్రత్యేక చొరవ తీసుకుని తక్షణమే పరిష్కరించాలని రవి గౌడ్ కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు మట్టే శ్రీనివాస్, ఆరెల్లి వినయ్ కుమార్, చెట్టిపెల్లి హరీశ్, ఎం.డి. అజ్జు, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# వినాయక నిమజ్జనం సందర్భంగా టేక్మాల్ ఎస్సై అరవింద్ కుమార్ కు సన్మానం



(మన ప్రజాప్రతినిధి తెలుగు దినపత్రిక టేక్మాల్ ):మండలం పరిధిలోని కాద్లూర్ గ్రామ తండాలో వినాయక నిమజ్జనం సందర్భంగా ఏర్పాటు అన్నదాన కార్యక్రమనికి ముఖ్య అతిథిగా విచ్చేసిన టేక్మాల్ ఎస్సై అరవింద్ కుమార్ , శాలువ కప్పి ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ సిద్ధు , ఉపసర్పంచ్ శ్రీహరి, వార్డు మెంబర్ చంద్రశేఖర్, రంగులాలు,సురేష్, విట్టల్, సురేందర్,నరేష్ చారి, తదితరులు పాల్గొన్నారు

# గుర్రంపోడులో మేడి వెంకన్న ఆధ్వర్యంలో ఘనంగా అన్నదాన కార్యక్రమం



మన ప్రజాప్రతినిధి తెలుగు దినపత్రిక : సెప్టెంబర్ 22 గుర్రంపోడు :నల్గొండ జిల్లా గుర్రంపోడు మండల కేంద్రంలో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. స్థానిక శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో శ్రీ వెంకటేశ్వర యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణనాధుని వద్ద కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు మేడి వెంకన్న ఆధ్వర్యంలో మంగళవారం భారీ అన్నదాన (అన్నప్రసాద వితరణ) కార్యక్రమం నిర్వహించారు. ఆలయానికి విచ్చేసిన భక్తులకు, మండల ప్రజలకు మేడి వెంకన్న స్వయంగా అన్నప్రసాదాన్ని వడ్డించారు. అదేవిధంగా మండల కేంద్రంలోని పలు కూడళ్లలో ప్రతిష్ఠించడానికి ఆయన భారీ విగ్రహాలను అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకుడు మేడి వెంకన్న మాట్లాడుతూ.. స్వామివారి కృపతో మండల ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ప్రజలకు సేవ చేయడమే తన ధ్యేయమని, రాబోయే రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడుతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి గాలి రవికుమార్, ఆలయ చైర్మన్ జాల పెద్ద సత్తయ్య, గాలి కొండలు, శ్రీను, వెలుగు యాదయ్య, తగుళ్ల యాదయ్య, రావుల కొండలు, చేగొండి మల్లేష్, జాల నరసింహ, పోలేపల్లి భద్రయ్య, కమిటీ సభ్యులు, మరియు భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎస్సై , సంబంధిత అధికారుల హామీతో దీక్ష విరమించిన అక్కెం నాగరాజు



మన ప్రజాప్రతినిధి/ మనకొండూరు తేదీ 22 సెప్టెంబర్ :అనంతారం బిక్కవాగుపై అసంపూర్తిగా ఉన్న బ్రిడ్జి నిర్మాణ పనులు పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ అక్కెం నాగరాజు చేపట్టిన ఆమరణ నిరాహార దీక్షను మంగళవారం మధ్యాహ్నం ఎస్సై ఉపేంద్రచారి హామీతో విరమించారు. 30 గంటలపాటు కొనసాగిన దీక్ష అనంతరం ఎస్సై ఉపేంద్రచారి నాగరాజుకు జ్యూస్ ఇచ్చి దీక్షను విరమింపజేశారు. బ్రిడ్జి నిర్మాణ పనులు ప్రారంభించడంతో పాటు అసంపూర్తిగా ఉన్న పనులను నెల రోజుల్లోగా పూర్తి చేస్తామని కాంట్రాక్టర్ హామీ ఇవ్వడంతో నాగరాజు దీక్ష విరమించేందుకు అంగీకరించారు.నెల రోజుల్లోగా బ్రిడ్జి పనులు పూర్తి చేయకపోతే మరోసారి పోలీస్‌స్టేషన్ ఎదుట ఆమరణ నిరాహార దీక్ష చేపడతానని అక్కెం నాగరాజు స్పష్టం చేశారు. ఇచ్చిన హామీకి కట్టుబడి పనులు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ప్రజల ఇబ్బందులకు శాశ్వత పరిష్కారం చూపే వరకు తన పోరాటం కొనసాగుతుందని తెలిపారు.అనంతారం బిక్కవాగుపై చేపట్టిన బ్రిడ్జి నిర్మాణ పనులు పదేళ్లుగడుస్తున్నా పూర్తికాకపోవడంపై గ్రామ యువకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. బ్రిడ్జి అందుబాటులోకి రాకపోవడంతో విద్యార్థులు, రైతులు, వృద్ధులు సహా ప్రజలు రాకపోకల్లో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఇకనైనా పనులను వేగవంతం చేసి బ్రిడ్జిని అందుబాటులోకి తీసుకురావాలని కోరారు.నాగరాజు దీక్షకు మద్దతుగా అనంతారం గ్రామ యువకులు మండుటెండలో గొడుగులు పట్టుకుని వినూత్నంగా నిరసన తెలిపారు. రెండు రోజులుగా కొనసాగిన దీక్షకు పలువురు నాయకులు సంఘీభావం ప్రకటించారు. బీజేపీ నాయకులు స్వామి, హరీష్, శ్రీనివాస్ దీక్షా శిబిరాన్ని సందర్శించి నాగరాజుకు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమటం రాములు, వొల్లల వెంకటేష్, బొల్లం వెంకటేష్, ఆకుల శ్రీనివాస్, బట్టి క్రాంతి, కదం జయంత్,అక్కెం ఉపేందర్, బీజేపీ మండల అధ్యక్షుడు భూమల్ల అనిల్, బదుగు రమేష్ మచ్చ ప్రభాకర్, మల్యాల రాజశేఖర్,బొల్లం శ్రీకాంత్, బట్టి చంద్రమౌళి చల్ల ఆంజనేయులు, గోనేపెల్లి వెంకటేష్, విజయ్, రవి, రాకేష్, వేలుమల హరీష్ శ్రీకర్, సురేందర్, చంద్రం, హరి కృష్ణ రామ్, సాయి, స్వామి, వెంకటేష్ వంశీ, అవినాష్, మధు, హరీష్, పర్షి, అజయ్, తదితరులు పాల్గొన్నారు.

# నవ తెలంగాణ రిపోర్టర్ సీనియర్ జర్నలిస్ట్ శ్రీనివాస్ కుటుంబాన్నీ కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట నియోజకవర్గం ఇంచార్జ్ పూజల హరికృష్ణ పరామర్శ



మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక సెప్టెంబర్ 22 సిద్దిపేట: నవ తెలంగాణ దినపత్రిక సిద్దిపేట జిల్లా స్టాఫ్ రిపోర్టర్ శ్రీనివాస్ తండ్రి పెల్లి చంద్రయ్య ఇటీవల గుండెపోటుతో మరణించారు. విషయం తెలుసుకున్న సిద్దిపేట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ పూజల హరికృష్ణ మంగళవారం వారి నివాసానికి వెళ్లి శ్రీనివాస్ వారి కుటుంబ సభ్యులను కలిసి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. శ్రీనివాస్ తండ్రి ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షిస్తూ ఈ దుఃఖ సమయంలో కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ప్రసాదించాలని భగవంతుడిని ప్రార్థించారు. కాంగ్రెస్ పార్టీ తరఫున ఆ కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ పరామర్శ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కాలీముద్దీన్ మమ్మద్. మాజీ కౌన్సిలర్ పయ్యావుల ఎల్లం. యాదవ్ కొంగ సాంబమూర్తి, ఎర్రమహేందర్,ఆత్మ డైరెక్టర్ చోట అజమాత్ ,కార్యకర్తలు మరియు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత



నేరేడుచర్ల (మన ప్రజాప్రతినిధి దినపత్రిక )పిఎంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నేరేడుచర్ల నందు పాఠశాల ఎకో క్లబ్ విద్యార్థులుద"తల్లి పేరున ఒక చెట్టు" ( ఏక్ పేడ్ మా కే నామ్ )కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు తల్లిదండ్రులు మరియు పుట్టిన రోజును జరుపుకుంటున్న విద్యార్థులతో కలిసి ప్రధానోపాధ్యాయులు బట్టు మధు ఎకో క్లబ్ ఇన్చార్జి ఉపాధ్యాయులు ఎం జానకి రాములు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉత్సాహంగా మొక్కలు నాటారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకై ప్రతి ఒక్కరూ కుటుంబ భాగస్వామ్యంతో,తమకు ఎంతో ఇష్టమైన తమ తల్లి పేరున మొక్కలు నాటి సంరక్షించాలని ప్రస్తుత "ఎల్నినో" వర్షాభావ పరిస్థితులకు మరియు ఇటీవలి విపత్తులకు పర్యావరణ సమతుల్య లోపమేనని, విపత్తుల నివారణ,మానవాళి మనుగడకు పర్యావరణ పరిరక్షణ ఒక ఉద్యమంగా చేపట్టడం మొక్కలు నాటి సంరక్షించడం అత్యంత ఆవశ్యకమని అన్నారు కార్యక్రమంలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

# మల్లన్న క్షేత్రంలో మహాగణపతి పూజా కార్యక్రమం



మన ప్రజా ప్రతినిధి దినపత్రిక, కొమురవెల్లి, జనగామ నియోజక వర్గం:జనగామ నియోజక వర్గం.కొమురవెల్లి పట్టణ కేంద్రంలోని శ్రీ మల్లికార్జున స్వామి వారి దేవస్థానంలో నిర్వహిస్తున్నటువంటి మహాగణపతి నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా ఈరోజు తొమ్మిదవ రోజు ఉదయం స్వామివారికి రుద్రాభిషేకం మరియు క్షేత్రపాలక పూజ నిర్వహించే మహా గణపతి సన్నిధిలో గణపతి పూజ శ్రీ గౌరీ పూజ అఖండదీప పూజ,జగద్గురు పంచాచార్యుల పూజ, ఆదిత్యాది నవగ్రహ దేవత ఆరాధన, బ్రహ్మాది పంచపాలిక దేవత ఆరాధన,ఇంద్రాది అష్ట దిక్పాలక ఆరాధన,ప్రధాన కలశ,ఆరాధన, మరియు మహాగణపతి స్వామి వారికి చతుషష్టి ఉపచార మహా పూజ నిర్వహించడంజరిగింది. అనంతరం అగ్ని ప్రతిష్ట,మహాగణపతి,గౌరీ, నవగ్రహ,దిక్పాలక,పంచాచార్య, రుద్ర,మృత్యుంజయ,అష్టోత్తర శత లక్ష్మీ గణపతి మూలమంత్ర మహా హోమ,జయాది హోమ,అష్టదిక్పాలక బలి చేసి,లోక కళ్యాణార్థం మహా పూర్ణాహుతి కార్యక్రమం నిర్వహించడం జరిగింది.అనంతరం స్వామివారికి నీరాజన మంత్రపుష్ప సమర్పణ జరిగింది.రాజోపచారాలుచేసి,గణేశ స్వరూపబ్రహ్మచారి పూజ నిర్వహించడం జరిగింది.అనంతరం ఈ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు



తీర్థప్రసాద వితరణ చేశారు.అదేవిధంగా భక్తులందరికీ కూడా అన్న మహా ప్రసాద వితరణ కూడా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలోఆలయ కార్యనిర్వహనాధికారి.సుధాకర్ రెడ్డి,ఏ ఈ ఓ.బుద్ధి శ్రీనివాస్,పర్యవేక్షకులు నీలా చేకంద్రశేఖర్,ఉపాధ్యాయుల చంద్రశేఖర్,మరియు దేవస్థాన కార్యవర్గ సిబ్బంది పాల్గొన్నారు

# STU 80 వసంతాల వైభవోత్సవ పోస్టర్ ఆవిష్కరణ



మఠంపల్లి (మన ప్రజా ప్రతినిధి దినపత్రిక )రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం (ఎస్టీయూ) ఆవిర్భవించి 80 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా సెప్టెంబర్ 27, 2026న హైదరాబాద్‌లో నిర్వహించనున్న లి“80 వసంతాల వైభవోత్సవం”లికు సంబంధించిన పోస్టర్‌ను మఠంపల్లి మండల ఎస్టీయూ నాయకుల ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. మఠంపల్లి మండల ఎంపీడీవో కార్యాలయంలో సూపరింటెండెంట్ కృష్ణవేణి మేడం చేతుల మీదుగా పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కృష్ణవేణి మాట్లాడుతూ.. 80 సంవత్సరాలుగా ఉపాధ్యాయుల సంక్షేమం కోసం సేవలందిస్తున్న ఘనమైన సంఘం ఎస్టీయూ అని కొనియాడారు. భవిష్యత్తులోనూ ఉపాధ్యాయులకు మరిన్ని సేవలు అందిస్తూ సంఘం ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయూ గౌరవ అధ్యక్షులు కీత శ్రీనివాస్, సీనియర్ నాయకులు రామిశెట్టి వేణుగోపాల్, మండల అధ్యక్షుడు కందుల కిరీటం, ప్రధాన కార్యదర్శి చీపిరి రాజేష్, జిల్లా నాయకులు కొనగంటి రామిరెడ్డి, నందిపాటి సైదులు, ఎర్రయ్య, మర్రు రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ కలిసిన కౌన్సిలర్ షరీఫా బేగం



మన ప్రజా ప్రతినిధి దినపత్రిక,చేర్యాల, జనగామ నియోజకవర్గం:జనగామ నియోజకవర్గం. మైనార్టీ సంక్షేమ భవన్లో తెలంగాణ రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఉబేదుల్లా కొత్వాల్,ని చేర్యాల మున్సిపల్ కౌన్సిలర్ షరీఫా బేగం కాజా మర్యాదక పూర్వకంగా కలవడం జరిగింది. జనగాం నియోజకవర్గంలోని మద్దూరు,కొమురవెల్లి, దులిమిట్ట,చేర్యాల, చేర్యాల పట్టణం,ముస్లిం మైనార్టీలకు కుట్టు మిషన్లు భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి మరియు జనగామ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొమ్మూరు ప్రతాపరెడ్డి, సహకారంతో కుట్టు మిషన్లు యాభైఆరు మంది లబ్ధిదారులకు మంజూరు ఇచ్చిన మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ ఉబేదుల్లా కొత్వాల్ ని అభినందించడం జరిగింది. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో పది సంవత్సరాలలో మైనార్టీల సంక్షేమం కొరకు ఒక్క రూపాయి కూడా జనగామ నియోజకవర్గం ఖర్చు చేయలేదు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక మొట్టమొదటగా యాభై ఆరు మంది ముస్లిం మైనార్టీ మహిళలకు కుట్టు మిషన్లు మంజూరు ఇవ్వడం జరిగింది. దానితోపాటు చేర్యాల పట్టణంలోని షాది ఖానా అభివృద్ధికి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి,నిధులతో పది లక్ష రూపాయలు మంజూరు ఇవ్వడం జరిగింది. త్వరలోనే కుట్టుమిషన్లతోపాటు ఎంపీ నిధులను ద్వారా మంజులైనటువంటి షాది ఖానా అభివృద్ధికి నిధులు కేటాయించినటువంటి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి తో కుట్టుమిషన్ల పంపిణీ మరియు షాది ఖానా పనులకు శంకుస్థాపన చేయడం జరుగుతుంది. ఈ అభివృద్ధి పనులు మంజూరు చేయడానికి కృషి చేసినటువంటి భువనగిరి పార్లమెంట్ సభ్యులు సామల కిరణ్ కుమార్ రెడ్డి కి మరియు జనగామ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొమ్మూరి ప్రతాప్ రెడ్డి కి ముస్లిం మైనార్టీలకు పక్షాన ధన్యవాదాలు తెలుపుతున్నామని అన్నారు.

# సిద్దిపేటలో ఘనంగా వినాయక నవరాత్రోత్సవాలు

## వివిధ వార్డుల్లో గణనాథుడిని దర్శించుకున్న కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట నియోజకవర్గ ఇన్చార్జ్ పూజల హరికృష్ణ



మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక సెప్టెంబర్ 22 సిద్దిపేట: సిద్దిపేట పట్టణంలోని వివిధ వార్డుల్లో నిర్వహిస్తున్న శ్రీ వినాయక నవరాత్రోత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన గణనాథుల విగ్రహాలను సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ పూజల హరికృష్ణ ముఖ్య అతిథిగా హాజరై దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. 40వ వార్డులో శ్రీ మిత్ర వెల్ఫేర్ అసోసియేషన్ వారి ఆహ్వానం మేరకు పూజల హరికృష్ణ గణనాథుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ నాయకులు రమేష్, సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు. 16వ వార్డులో రెబల్స్ యూత్ అసోసియేషన్ వారి ఆహ్వానం మేరకు పూజల హరికృష్ణ గణనాథుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ నాయకులు ఉప్పెరెట్ల సంతోష, దుర్గాప్రసాద్, సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు. అదే విధంగా 16వ వార్డులోని వరాహ లక్ష్మి యూత్ అసోసియేషన్ వారి ఆహ్వానం మేరకు కూడా పూజల హరికృష్ణ వినాయకుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఉప్పెరెట్ల సంతోష, దుర్గాప్రసాద్, అసోసియేషన్ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు. 19వ వార్డులో ఈగల్ యూత్ అసోసియేషన్ వారి ఆహ్వానం మేరకు పూజల హరికృష్ణ గణనాథుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈగల్ అసోసియేషన్ నాయకులు మోత్కూరి కళ్యాణ్, సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పూజల హరికృష్ణ మాట్లాడుతూ, వినాయక నవరాత్రోత్సవాలు ప్రజల్లో భక్తిభావంతో పాటు ఐక్యత, సోదరభావాన్ని పెంపొందిస్తాయని, ప్రతి ఒక్కరూ ప్రశాంత వాతావరణంలో ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవాలని ఆకాంక్షించారు. గణనాథుని ఆశీస్సులతో సిద్దిపేట ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆత్మ కమిటీ చైర్మన్ పూజల గోపిక్రిష్ణ, డీసీసీ కార్యదర్శి కొత్త మహిపాల్ రెడ్డి, గుర్రం అంజిరెడ్డి,టెంపుల్ చైర్మన్ కరుణాకర్. భాగన్న, వాహబ్ ,మైనారటీ జిల్లా చైర్మన్ రషద్, ఎర్ర మహేందర్,సర్పంచ్ నవీన్, ఉప సర్పంచ్ సంతోష్ రెడ్డి జనార్దన్ రెడ్డి, దెశెట్టి నరేష్, అతిక్, పవన్ కుమార్, వల్లెపు, చోట. అజమాత్,తదితరులు పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రత,వ్యక్తిగత పరిశుభ్రత ప్రతి ఒక్కరు పాటించాలి




మన ప్రజా ప్రతినిధి దినపత్రిక,కొమురవెల్లి, జనగామ నియోజకవర్గం:జనగామ నియోజకవర్గం. సిద్దిపేట జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ తెలంగాణ సాంస్కృతిక సారధి మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాస్ వర్మ ఆదేశాల మేరకు కొమురవెల్లి మండలం గురవన్నపేట గ్రామంలో పరిసరాల పరిశుభ్రత వ్యక్తిగత పరిశుభ్రత తడి చెత్త పొడి చెత్త అవగాహన సాంస్కృతిక సారధుల కళా ప్రదర్శనలో సర్పంచ్ బుడిగే జాహంగీర్ గౌడ్ మాట్లాడుతూ మనమందరం కూడా ఆదర్శవంత గ్రామంగా ఆరోగ్య క్షేమంగా తీర్చిదిందుకుందామని ప్రతి ఒక్కరు తడి చెత్త పొడి చెత్త హానికరమైన చెత్త వేరు చేయాలని పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే ఊరంతా బాగుంటుందని ప్రజలకు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సాంస్కృతిక సారథి టీం లీడర్ పిల్లిట్ల శ్యామ్ సుందర్,కవి గాయకులు పిన్నింటి రత్నం, పుల్లూరి యాదగిరి,సనువాల కనకయ్య,గెంటే హరిప్రసాద్,పన్నీరు శ్రీనివాస్,ఎల్ల సిద్దులు, తండ బిక్షపతి,బండారు నర్సింలు,చెదిరి పద్మ, సల్ల మమత,రాచపల్లి శైలజ,తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడి మెదక్ జిల్లా కబడ్డీ పోటీలకు చేర్యాల గురుకుల విద్యార్థులు ఎంపిక



మన ప్రజా ప్రతినిధి దినపత్రిక,చేర్యాల, జనగామ నియోజకవర్గం :జనగామ నియోజకవర్గం. సిద్దిపేట జిల్లా కేంద్రంలో ఈ నెల 21 తేదీన జరిగిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్ 19 విద్యార్థుల కబడ్డీ పోటీలలో చేర్యాలలోని సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాసంస్థకు చెందిన విద్యార్థులు పాల్గొని జిల్లా స్థాయిలో ద్వితీయ బహుమతి గెలుచుకున్నారు. అదేవిధంగా ఉమ్మడి మెదక్ జిల్లా జట్టుకు ఇద్దరు విద్యార్థులు చరణ్,కృష్ణ,ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపల్ పోలోజు నరసింహ చారి,మంగళవారం తెలిపారు. వీరికి కళాశాల ప్రిన్సిపాల్ ఫిజికల్ డైరెక్టర్ సురేష్ కుమార్,పి ఈ టి. రేణుక,ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు,అభినందించారు.

# అమ్మ పేరుతో మొక్కలు నాటండి...




మన ప్రజాప్రతినిధి దినపత్రిక,చేర్యాల, జనగామ నియోజకవర్గం:జనగామ నియోజకవర్గం. కేంద్ర ప్రభుత్వము చేపట్టిన వికసిత్ భారత్ కార్యక్రమంలో భాగంగా మంగళవారము చేర్యాల మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో విద్యార్థుల చేత ప్రిన్సిపల్ అమ్మ పేరుతో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షించే బాధ్యత ప్రతి విద్యార్థి తీసుకోవాలని అన్నారు. నాటిన మొక్క స్వయంగా సంరక్షించే టట్లు ఉపాధ్యాయులు ప్రోత్సహించాలని అన్నారు. పాఠశాల ఆవరణలో పచ్చదనంతో నిండిన మొక్కలు ఉండటం మూలంగా స్వచ్ఛమైన ఆరోగ్యకరమైన వాతావరణ ఉంటుందని అన్నారు. ఈ ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టామని విద్యార్థులకు తెలిపారు. ఈరోజు అమ్మ పేరుతో నాటిన మొక్క రేపటి భావితరాలకు నీడను ఇస్తుందని పర్యావరణ పరిరక్షణకు బోధపడుతుందని ఆయన విద్యార్థుల్లో చైతన్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ వైస్ ప్రిన్సిపాల్ వెంకటాద్రి, జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ రాజ్ కుమార్,తోపాటు అధ్యాపకులు,విద్యార్థులు,పాల్గొన్నారు

# గురుకుల విద్యార్థులకు ప్రశంస పత్రాలు



మన ప్రజా ప్రతినిధి దినపత్రిక,చేర్యాల, జనగామ నియోజకవర్గం :జనగామ నియోజకవర్గం. చేర్యాల పట్టణ కేంద్రంలోని స్థానిక సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాసంస్థకు చెందిన విద్యార్థులు చేర్యాలలోని ప్రభుత్వ వైద్యశాల నిర్వహించిన స్పెషల్ క్యాంపు ఇంటర్నల్ షిప్ ప్రోగ్రాం లో విద్యాసంస్థ నుంచి చేరవేణి కృష్ణ,బైరం సాయికుమార్,పాల్గొని ప్రశంసా పత్రాలు అందుకున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ పోలోజు నరసింహ చారి,మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. వీరిని కళాశాల ప్రిన్సిపల్ అధ్యాపకులు అభినందించారు

# వినాయక మండపాల బాటలో వంగ రాజేశ్వర్ రెడ్డి

## అర్బన్ మండలంలో 49 చోట్ల ఆత్మీయ పలకరింపు



మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక సెప్టెంబర్ 22 సిద్దిపేట:సిద్దిపేట నియోజకవర్గంలోని అర్బన్ మండలంలో ఆదివారం రోజు వంగ రాజేశ్వర్ రెడ్డి వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఒకేరోజు 49 వినాయక మండపాలను దర్శించుకున్నారు. ప్రతి మండపం వద్ద వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తిశ్రద్ధలతో స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయా వినాయక ఉత్సవ కమిటీల సభ్యులు, యువత, కాలనీవాసులు, మహిళలు, భక్తులు వంగ రాజేశ్వర్ రెడ్డి గారికి ఆత్మీయ స్వాగతం పలికారు. ప్రతి మండపం వద్ద ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ, యువతతో ముచ్చటిస్తూ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఒక్కరోజే 49 వినాయక మండపాల దర్శనం ద్వారా అర్బన్ మండలంలోని వివిధ ప్రాంతాల్లో ప్రజలతో వంగ రాజేశ్వర్ రెడ్డి మమేకమయ్యారు. భక్తి, ఆధ్యాత్మికతతో పాటు ప్రజల మధ్య ఐక్యత, సోదరభావం మరింత బలపడాలని ఆయన ఆకాంక్షించారు. వినాయక నవరాత్రి ఉత్సవాలు ప్రశాంతంగా, భక్తిశ్రద్ధలతో కొనసాగాలని కోరుతూ ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజల ఆప్యాయత, అభిమానమే తనకు మరింత సేవ చేయాలనే స్ఫూర్తినిస్తుందని వంగ రాజేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. 49 మండపాలు వేలాది భక్తులు. అర్బన్ మండలమంతా ఆత్మీయ సందడి. ఆదివారం వంగ రాజేశ్వర్ రెడ్డి గారి పర్యటన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. వంగ రాజేశ్వర్ రెడ్డి దర్శించుకున్న అర్బన్ మండల లోని గ్రామాల వివరాలు.. ఇమాంబాద్,ఎన్సాన్ పల్లి, తడకపల్లి, పొన్నాల, నాంచారుపల్లి, మిట్టపల్లి, వెల్కటూర్, చిన్నకోడూరు మండలం ఇబ్రహీం నగర్, గోనపల్లి, చర్లంకిరెడ్డిపల్లి, రంగధాంపల్లి, శ్రీనగర్ కాలనీ భారీ మామ్ సిద్దిపేట.

# ఎంజీఎం దుస్థితిపై ప్రశ్నిస్తే దాడులు చేస్తారా?



మన ప్రజా ప్రతినిధి దినపత్రిక,జనగామ నియోజకవర్గం :జనగామ నియోజకవర్గం. వరంగల్ ఎంజీఎం ఆసుపత్రి దుస్థితిని ప్రశ్నిస్తూ సందర్శనకు వెళ్లిన మాజీ చీఫ్ విప్, మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్‌పై పోలీసులు వ్యవహరించిన తీరును జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి,తీవ్రంగా ఖండించారు. ఎంజీఎంలో బెడ్లు,ఆంబులెన్స్‌ల కొరత,పైకప్పులు పెచ్చులూడుతున్న దుస్థితిపై ప్రశ్నించిన ప్రజాప్రతినిధిని అడ్డుకుని దాడి చేయడం దారుణ మన్నారు. ప్రజా సమస్యలను ప్రశ్నించినందుకు కడుపులో తన్నడం, గాయపర్చడం ఏ విధమైన ప్రజాస్వామ్య పాలన? అని ప్రశ్నించారు. ఆసుపత్రుల పరిస్థితులను చక్కదిద్దా ల్సిన ప్రభుత్వం.. ప్రశ్నించే వారిపై పోలీ సులతో దాడులు చేయించడం సిగ్గు చేటన్నారు. పోలీసుల అత్యుత్సాహాన్ని వెంటనే అరికట్టి, వినయ్ భాస్కర్‌పై జరిగిన ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవా లని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యలపై ప్రశ్నించడం ప్రజాప్రతినిధుల బాధ్యత.. ఆ గొంతును పోలీసు బలంతో అణచి వేయడం ఎవరి వల్లా సాధ్యం కాదని పల్లా రాజేశ్వర్ రెడ్డి,స్పష్టం చేశారు.

మన ప్రజాప్రతినిధి
బుధవారం 23 సెప్టెంబర్ 2026

# హలో వార్డ్ మెంబెర్స్ చలో హైదరాబాద్ పోస్టర్ సిద్దిపేటలోఆవిష్కరణ



మన ప్రజా ప్రతినిధి దినపత్రిక,చేర్యాల, జనగామ నియోజకవర్గం :జనగామ నియోజకవర్గం.సిద్దిపేట జిల్లా కేంద్రంలోని కెసిఆర్ నగర్ కాలనీలో హలో వార్డు మెంబర్స్ చలో హైదరాబాద్ సెప్టెంబర్ 29 ఇందిరా పార్క్ మహాధర్నా జయప్రదం చేయాలని కోరుతూ పోస్టర్ ఆవిష్కరణ నిర్వహించారు.ఈ సందర్భంగా వార్డు సభ్యుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు న్యాయవాది అతికం రాజశేఖర్ గౌడ్,రాష్ట్ర గౌరవ అధ్యక్షులు అందే బీరన్న,మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న వార్డు సభ్యులకు గౌరవ వేతనం మూడు వేలు ఇవ్వాలని,వార్డు సభ్యులకు హెల్త్ ఇన్సూరెన్స్ లు కల్పించాలని,ఎవరైనా వార్డు సభ్యులు అకాల మరణం చెందితే పది లక్షల నష్టపరిహారం ఇవ్వాలని,వార్డు సభ్యుల పేర్లను శిలాఫలకాలలో చేర్చాలని,వార్డు సభ్యుల సంక్షేమ నిధిని ప్రభుత్వం తక్షణమే ఏర్పాటు చేయాలని కోరుతూ ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమానికి ప్రతి ఒక్క వార్డు సభ్యులు హాజరై జయప్రదం చేయాలని కోరారు. వార్డు సభ్యుల హక్కుల కోసం వార్డు సభ్యుల సమస్యల పరిష్కారం లక్ష్యంగా పనిచేస్తున్నామని తెలిపారు.గ్రామీణ ప్రాంతాలలో వార్డు సభ్యులు ఎంతో గాను అభివృద్ధిలో భాగస్వామ్యం అవుతున్నారని కానీ ప్రభుత్వం సరైన విధంగా గుర్తించడం లేదని అన్నారు.భారతదేశంలో వివిధ రాష్ట్రాలలో గౌరవ వేతనం అమలుపరుస్తున్నారని దానిని మన రాష్ట్రంలో కూడా అమలుపరిచే విధంగా ప్రభుత్వం పంచాయతీరాజ్ శాఖ ప్రయత్నం చేయాలని తెలిపారు.గ్రామీణ ప్రాంతాలలో వార్డు సభ్యులపై సర్పంచులు పెత్తనం చెలాయిస్తున్నారని ఎక్కడైనా పంచాయతీరాజ్ జిల్లా అధికారులకు మండల స్థాయి అధికారులకు దృష్టికి వస్తే చర్యలు తీసుకునే విధంగా జీవోను ప్రభుత్వం ఇవ్వాలని వార్డు సభ్యులపై దాడులు చేయకుండా నియంత్రించేందుకు ప్రత్యేక చట్టం తేవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యుల సంఘం సిద్దిపేట జిల్లా అధ్యక్షులు ఎలుక శ్రీశైలం యాదవ్,చిలువకోడూరు మండల అధ్యక్షులు గొల్లపల్లి ఆంజనేయులు,రాష్ట్ర గౌరవ సలహాదారులు పాకాల లక్ష్మారెడ్డి,నాయకులు మోతే అంజయ్య,తదితరులు పాల్గొన్నారు.


# చిన్నకోడూరు మండలంలోని కిస్టాపుర్ రహదారి అస్తవ్యస్తం



మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక సెప్టెంబర్ 22 చిన్నకోడూరు:సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండలంలోని కిస్టాపూర్ గ్రామనికి రోడ్డు మొత్తం గుంతలుగా ఏర్పడిగ్రామ ప్రజలకు చాలా ఇబ్బందులకు గురవుతున్నామని పట్టించుకునే నాథుడే లేదని సర్పంచ్ రాజిరెడ్డి ఆవేదన తెలిపారు.కిష్టాపూర్ గ్రామంలోని ప్రధాన రహదారి అధ్వానంగా మారడంతో ప్రయాణికులు, గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రహదారిపై గుంతలు ఏర్పడి రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతోందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.వర్షాకాలంలో పరిస్థితి మరింత దారుణంగా మారడంతో వాహనదారులు, పాదచారులు ఇబ్బందులు పడుతున్నారని గ్రామ సర్పంచ్ తెలిపారు. గ్రామ ప్రజల సమస్యలను సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని, రహదారి మరమ్మతులకు చర్యలు తీసుకోవాలని పలుమార్లు కోరినా స్పందన లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి కిష్టాపూర్ రహదారికి వెంటనే మరమ్మతులు చేపట్టి ప్రయాణికులు, గ్రామ ప్రజల ఇబ్బందులను తొలగించాలని సర్పంచ్ రాజిరెడ్డి కోరారు. లేని యెడల రోడ్డు దిగ్బంధం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వివేకానంద యూత్ ఆధ్వర్యంలో ఘనంగా చంద్రపూర్ గ్రామంలో కుంకుమార్చన

మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక సెప్టెంబర్ 22 చిన్నకోడూరు:వినాయక నవరాత్రులలో భాగంగా చిన్నకోడూరు మండలం చంద్లాపూర్ గ్రామంలో వివేకానంద యూత్ ఆధ్వర్యంలో ఘనంగా కుంకుమార్చన పూజ నిర్వహించారు. అనంతరం సిద్ధి వినాయకుడికి 30 రకాల తీపి వంటకాలతో నైవేద్యం సమర్పించారు. కార్యక్రమంలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. వర్షాలు సమృద్ధిగా కురిసి పాడి పంటలతో గ్రామ ప్రజలు సుభిక్షంగా ఉండాలని కోరుకున్నట్టు నిర్వాహకులు తెలిపారు.





# మాట్లాడే పెదవులు కన్నా, సేవలు చేసే చేతులు మిన్న

# దుబ్బాక కాంగ్రెస్ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి



మన ప్రజ ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట సెప్టెంబర్ 22:మాట్లాడే పెదవుల కన్నా సేవలు చేసే చేతులు మిన్న అన్న విధంగా, పుట్టిన ఊరు పై మమకారం పుట్టిన ఊరుకు ఏదైనా చేయాలని తపన సత్యనారాయణ తన చిన్నతనంలోనే హైదరాబాదులో స్థిర నివాసం ఏర్పరుచుకొని కాంట్రాక్టు పనులు చేస్తూ ఆర్థికంగా మంచి ఉన్నత స్థాయికి చేరుకోవడం జరిగింది గ్రామంలో ప్రాథమిక పాఠశాలలకు చెందిన 127 మంది విద్యార్థులకు క్రీడా దుస్తులను సిద్ధమ్మ సత్యనారాయణ ఆర్థిక సహకారంతో దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చేరుకు శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు, ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు ఊర్మిళ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన క్రీడా పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చెరుకు శ్రీనివాస్ రెడ్డి హాజరయ్యారు, కార్యక్రమానికి హాజరైన అధితులతోపాటు ముఖ్య అతిథి చేరుకు శ్రీనివాస్ రెడ్డిని శాలువాలతో ఘనంగా సన్మానించారు, ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ జన్మించిన గ్రామంపై మమకారం ఉండడంతో గ్రామానికి ఏదైనా చేయాలనే తపనతో ఎంతో కొంత సహాయ సహకారాలు అందిస్తున్నారని గ్రామంలో ఏది కావాలన్నా తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని ఆయన తెలిపారు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నవీన్ కుమార్ మాట్లాడుతూ గతంలో మాజీ మంత్రి ముత్యంరెడ్డి హయాంలోనే చందాయిపేట గ్రామంలో ప్రభుత్వ పాఠశాల నిర్మాణం చేసుకోవడం జరిగిందని, కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే గ్రామాలు అభివృద్ధి చెందడం జరిగిందని, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నందున అభివృద్ధి అనేది చెరుకు శ్రీనివాస్ రెడ్డి తన సాధ్యమని అన్నారు, దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చేరిక శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఎంత సంపాదించిన సేవ చేయాలనే ఆలోచన కొందరికి వస్తుందని ప్రార్థించే పెదవుల కన్నా సేవ చేసే చేతులు మిన్న అని ఆయన అన్నారు, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక ప్రభుత్వ పాఠశాలలో ఎంతో అభివృద్ధి చెందుతున్నాయని ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలను పనిచేస్తున్నాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్య వైద్యంపై ప్రత్యేక దృష్టి పెట్టి విద్యార్థులకు అన్ని మౌలిక వసతులు ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు, ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మహేశ్వరి సాయిబాబా, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఊర్మిళ, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ రమ్య, ఉపసర్పంచ్ నగేష్ గుప్తా, మహాశీకాళి దేవాలయ కమిటీ చైర్మన్ సతీష్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నవీన్ కుమార్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు ఉప సర్పంచ్లు, గ్రామస్తులు బజారు స్వామి గౌడ్, శోభన్,పాల్గొన్నారు.

# వ్యవసాయ అభివృద్ధి పై అవగాహన సదస్సు




మన ప్రజా ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట :జైత్రం తండాలో ఎస్. ఎం. సెహగల్ ఫౌండేషన్, హెచ్‌డీఎఫ్‌సీ పారివర్తన్ ఆధ్వర్యంలో రైతులు, మహిళా రైతుల కోసం మంచి వ్యవసాయ పద్ధతులు పై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఎన్ఐపిహెచ్ఎం హైదరాబాద్‌కు చెందిన శాస్త్రవేత్త డా. పి. శక్తివేల్ ముఖ్య అతిథిగా హాజరై రైతులకు సేంద్రియ ఎరువులు, వర్మీకంపోస్ట్, కంపోస్ట్ తయారీ విధానాలు, ఎరువుల వినియోగం, పోషక యాజమాన్యం, నేల ఆరోగ్యం పంటల ఉత్పాదకతపై సాంకేతిక అవగాహన కల్పించారు.అలాగే,శివశరణప్ప, గౌతమ్ పాల్గొని రైతులతో చర్చించారు. సదస్సులో వర్మీకంపోస్ట్ తయారీ కోసం హెచ్డిపిఎఫ్ వర్మీకంపోస్ట్ బెడ్, వర్మీవాష్ తయారీ వినియోగ విధానాలను ప్రదర్శన ద్వారా వివరించారు. పంట అవసరాలకు అనుగుణంగా సేంద్రియ రసాయన ఎరువులను సమతుల్యంగా వినియోగించడం, నేలలో సేంద్రియ పదార్థాల పెంపు, సూక్ష్మజీవుల చురుకుదనం వంటి అంశాలపై అవగాహన కల్పించారు.కార్యక్రమంలో రైతులు,, లబ్ధిదారులు మహిళా రైతులు ఉత్సాహంగా పాల్గొని తమ అనుభవాలు, అభిప్రాయాలు సూచనలను పంచుకున్నారు. సదస్సులో నిర్వహించిన ప్రశ్నోత్తర కార్యక్రమంలో చురుకుగా పాల్గొన్న వారికి ప్రోత్సాహకలు అందజేశారు.ఈ కార్యక్రమం లో మిథిలేష, మణిదీప్, విజయ, ప్రగ్నా సిరి, చాంద్ బాషా గ్రామ సర్పంచ్ సుభాష్ గ్రామ కార్యదర్శి రాధా గ్రామ రైతులు పాల్గొన్నారు.

# పి ఎం శ్రీ చేగుంట విద్యార్థులు చందంపేట కోట ను క్షేత్ర పర్యటన




మన ప్రజ ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట సెప్టెంబర్ 22: చేగుంట మండల కేంద్రంలోని పిఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఏడవ తరగతి విద్యార్థులను సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు చల్లా లక్ష్మణ్ ఏడవ తరగతి సాంఘిక శాస్త్రంలోని రాజుల కట్టడాల పాఠం గురించి విద్యార్థులకు అవగాహన కల్పించడానికి సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు చల్లా లక్ష్మణ్ ఆధ్వర్యంలో చిన్న శంకరంపేట్ మండలంలోని చందంపేట గ్రామంలో ఉన్నటువంటి కోటను సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ నాయిని ప్రవీణ్ మాట్లాడుతూ చందంపేట గ్రామానికి గొప్ప చరిత్ర ఉందని, చందమ్మ అనే మహిళ ఈ గ్రామానికి నిర్మించిందని, ఈ కోట కూడా చరిత్రలో గొప్ప స్థానం ఉందని, ఒకప్పుడు ఈ గ్రామంలో ముత్యాలకు ప్రసిద్ధి చెందిందని, అందుకే చాలామంది ముత్యాల చందంపేట అని పిలుస్తారని వారన్నారు. ఈ క్షేత్రస్థాయి పర్యటన వలన విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జీ. రాధ, సిఆర్పి పులి రమేష్, గ్రామపంచాయతీ, కార్యదర్శి సంతోష్ కుమార్ ఉపసర్పంచ్ నరసింహులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# భీమవరం పట్టణ అభివృద్ధికి రూ 43 కోట్లు



భీమవరం సెప్టెంబర్ 22 మన ప్రజా ప్రతినిధి రాష్ట్రంలోని పట్టణ ప్రాంతాల్లో మౌలిక వసతులను మెరుగుపరచి పట్టణాల రూపురేఖలను మార్చే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన హైబ్రిడ్ యాన్యుటీ మోడల్ (హెచ్ఏఎం) అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంగళవారం కుప్పం నుంచి వర్చువల్ గా శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమాన్ని భీమవరంలోని ఆనంద్ ఇన్ కన్వెన్షన్ ఫంక్షన్ హాల్లో రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటి చైర్మన్, ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు), జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, కూటమి ప్రముఖులు నాయకులు పాల్గొని వీక్షించారు. తొలుత జ్యోతి ప్రజ్వలన చేసి శిలాఫలకం ఆవిష్కరించారు. ఎమ్మెల్యే అంజిబాబు మాట్లాడుతూ పట్టణాలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక నిధులు మంజూరు చేస్తోందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కుప్పం నుంచి వర్చువల్ గా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారని, భీమవరం పట్టణ అభివృద్ధికి రూ 43 కోట్లు మంజూరయ్యాయన్నారు. ఈ నిధులతో సెంట్రల్ లైటింగ్, రహదారుల విస్తరణ, పార్కుల అభివృద్ధి, పారిశుద్ధ్య పనులు చేపడతామని, పట్టణాలు అభివృద్ధి చెందితేనే రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. మున్సిపల్ ఎన్నికలు పూర్తయిన అనంతరం సుమారు రూ 100 కోట్ల అదనపు నిధులు వస్తాయని, వాటితో పట్టణ అభివృద్ధికి మరింత ఊతం లభిస్తుందని ఎమ్మెల్యే అంజిబాబు అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లకు ఎమ్మెల్యే అంజిబాబు ప్రత్యేక అభినందనలు తెలిపారు.జిల్లా కలెక్టర్ నాగరాణి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 123 పట్టణ స్థానిక సంస్థల్లో సుమారు రూ 7,469 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. పశ్చిమగోదావరి జిల్లాలోని ఆరు మున్సిపాలిటీల అభివృద్ధికి సుమారు రూ 210 కోట్లు మంజూరు కాగా భీమవరం పట్టణానికి రూ 43 కోట్ల నిధులు కేటాయించినట్లు కలెక్టర్ తెలిపారు. మంజూరైన నిధులతో చేపట్టే అభివృద్ధి పనులను నాణ్యతా ప్రమాణాలతో నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజా ప్రతినిధుల సమన్వయంతో ఈ పనులను పూర్తి చేయాలని అన్నారు. కార్యక్రమంలో అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, వీర మహిళలు, తెలుగు మహిళలు పాల్గొన్నారు.

# తాటిపాముల ప్రైమరీ స్కూల్లో స్థల పరిశీలన

# ఉత్తంకుమార్ రెడ్డి రాకకు ఆర్డీవో డి.ఎస్.పి అడిషనల్ కలెక్టర్




మన ప్రజా ప్రతినిధి తిరుమలగిరి మండల పరిధిలో తాటిపాముల గ్రామంలో హై స్కూల్ మరియు ప్రైమరీ స్కూల్ లో అడిషనల్ కలెక్టర్ హరి సింగ్ మరియు ఆర్డీవో వేణు మాధవరావు డి.ఎస్.పి ప్రసన్న కుమార్ అధికారులు స్థల పరిశీలన చేయడం మరియు రేపు జరగబోయే సభకు విచ్చేస్తున్న నీటిపారుదల శాఖ సివిల్ సప్లై కెప్టెన్ మంత్రివర్యులు నల్లమల ఉత్తంకుమార్ రెడ్డి గారు ఏడు కోట్ల సిఎస్ఆర్ నిధులతో చేపట్టిన పనులు నూతన చెక్ డ్యాం బ్రిడ్జి హైస్కూల్ మరియు ప్రైమరీ స్కూల్లోనూతన పాఠశాలల అభివృద్ధికి శంకుస్థాపన చేయడం జరుగుతుంది ఈ కార్యక్రమంలో మండలఅధికారులు తాసిల్దార్ వినోద్ రావు ఎస్సై గుత్త వెంకట్ రెడ్డి ఎంపీడీవో లాజర్ ఎంపీఓ భీమ్ సింగ్ ఎంఈఓ శాంతయ్య ఆర్ఐ సుజిత్ రెడ్డి విఆర్ఓ స్కూల్ టీచర్లు తదితరులు పాల్గొన్నా

## కోనసీమ తిరుమల వాడపల్లి దేవస్థానంలో భూసేకరణపై త్రీ-మెన్ కమిటీ సమావేశం



ఆత్రేయపురం, మన ప్రజా ప్రతినిధి న్యూస్, సెప్టెంబర్ 22:కోనసీమ తిరుమల వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానానికి వచ్చే భక్తుల భవిష్యత్తు అవసరాలు, సౌకర్యాలను దృష్టిలో ఉంచుకొని ఆలయం చుట్టూ ఉన్న మాడవీధులను ఆనుకుని ఉన్న ప్రైవేట్ భూములు, ఇళ్ల స్థలాలను ప్రభుత్వ నిబంధనల ప్రకారం భూసేకరణ ద్వారా కొనుగోలు చేసే అంశంపై ఈరోజు దేవస్థానం కార్యాలయంలో త్రీ-మెన్ కమిటీ సమావేశం నిర్వహించబడింది.కొత్తపేట ఆర్డీవో జి.వి.వి. సత్యనారాయణ గారి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో గ్రామస్తులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తూ నిర్ణయాలపై స్పందించేందుకు 15 రోజుల గడువు కోరారు. దీనిపై అధికారులు సానుకూలంగా స్పందించి తదుపరి సమావేశాన్ని త్వరలో నిర్వహిస్తామని తెలిపారు.ఈ సమావేశంలో దేవాదాయశాఖ రీజనల్ జాయింట్ కమిషనర్ వి. త్రినాథరావు, జిల్లా అసిస్టెంట్ కమిషనర్ సత్యనారాయణ, ఎంఆర్వో ఆర్. రామచంద్రమూర్తి, ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధరరావు, రెవెన్యూ, పోలీస్, పంచాయతీ శాఖ అధికారులు, గ్రామస్తులు మరియు దేవాదాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## ఛత్రపతి శివాజీ టీం యూత్ ఆధ్వర్యంలో ఘనంగా వినాయక అన్న ప్రసాద వితరణ



మన ప్రజాప్రతినిధి తెలుగు దినపత్రిక మేడ్చల్:మేడ్చల్ జిల్లా కీసర సర్కిల్ జవహర్ నగర్ చంద్రపురి కాలనీ డివిజన్ శ్రీ లక్ష్మీనరసింహస్వామి కాలనీ ఫేస్-I లో ఛత్రపతి శివాజీ టీం యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన వినాయక అన్న ప్రసాద వితరణ కార్యక్రమం.ఈ వేడుకలో బీజేపీ మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జ్ ఏనుగు సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ వినాయక చవితి వేడుకలు ప్రజలందరిలో ఐక్యతను, భక్తిభావాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు.ఛత్రపతి శివాజీ టీం యూత్ మరియు కాలనీవాసులు అందరూ కలిసికట్టుగా ఇలాంటి సామాజిక ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని కొనియాడారు.స్వామివారి ఆశీస్సులు అందరిపై ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జవహర్ నగర్ డివిజన్ బీజేపీ అధ్యక్షులు కమలాకర్, మాజీ కార్పొరేటర్ పనుగంటి బాబు,మేడ్చల్ జిల్లా ఎస్టీ మోర్చా అధ్యక్షులు లావుడ్యా రాము నాయక్,జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి మరాఠి రాంబాబు,2 ఉపాధ్యక్షులు దొంతమళ్ళ రాంబాబు,మాజీ ఓబీసీ అధ్యక్షులు ఆదిములం రాఘవేంద్ర,షాగా అనిల్ ముఖ్య అతిథులుగా విచ్చేశారు.అలాగే గణేష్ ఉత్సవ కమిటీ కన్వీనర్లు జవహర్ నగర్ డివిజన్ అరుణ్,చంద్రపూరి కాలనీ రాంబాబు మరియు జవహర్ నగర్ మాజీ సర్పంచ్ కారింగుల శంకర్ గౌడ్ తదితరులు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఛత్రపతి శివాజీ మహారాజ్ యూత్ టీం సభ్యులు గరడ్ దత్తా, మల్లూరి శ్రీనివాస్ (బొట్టు), కే.సాయి, కోటగిరి సంతోష్, గుండెటి యశ్వంత్, మల్లూరి వివేక్, గరడ్ ఆరుషి తదితరులు ఈ కార్యక్రమ నిర్వహణలో కీలక పాత్ర పోషించారు. ఈ వేడుకను విజయవంతం చేయడంలో కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు విశేష కృషి చేశారు.కార్యక్రమంలో అధ్యక్షుడు ఆర్.సి. శ్రీకాంత్, జనరల్ సెక్రటరీ కుమ్మరి కృష్ణ, కోశాధికారి కత్తెర్ల కిరణ్ యాదవ్,వర్కింగ్ ప్రెసిడెంట్స్ మూకర రవి, రంగుల హరికృష్ణ, గౌరవ అధ్యక్షులు ఎం.లక్ష్మీనారాయణ, ఉపాధ్యక్షులు రంగుల శంకర్,ఆర్గనైజింగ్ సెక్రటరీస్ కొండ్రాతి నరేష్, కోటగిరి సంతోష్ కుమార్, కార్యదర్శులు గరడ్ మహిపత్రావు దత్త, చిక్క రఘు,కెమ్మసరం నగేష్, సహాయ కార్యదర్శులు కెమ్మసరం సుజాత, మన్నె జ్యోతి, టి.సుజాత, గౌరవ సలహాదారులు సిల్వేరి శ్రీకాంత్, కెమ్మసరం చంద్రయ్య,పండుగ సతీష్ యాదవ్ పాల్గొన్నారు. అలాగే కార్యవర్గ సభ్యులు సి.హెచ్. బస్వరాజు, ఎర్ర వెంకటేష్, ఎం. వంశీ, వై. మహేందర్, చట్టు చిరంజీవి, తన్నీరు నాగరాజు, కుంచాల నవీన్ కుమార్, మిత్రా గౌతమ్, ఏ. నాగచారి, ఆర్. చిత్తారి తదితరులు పాల్గొని అన్నప్రసాద కార్యక్రమాన్ని దిగ్విజయం చేశారు

# సిరిసిల్ల స్కానింగ్ కేంద్రాలపై పర్యవేక్షణ పెంచాలి

# జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్



మన ప్రజా ప్రతినిధి /రాజన్న సిరిసిల్లసెప్టెంబర్, 22 :జిల్లాలోని స్కానింగ్ కేంద్రాల పనితీరుపై నిరంతరం పర్యవేక్షణ ఉంచాలని రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ వైద్య ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించారు. లింగ నిర్ధారణ పరీక్షల నిరోధకం, ఆడ-మగ జనాభా నిష్పత్తిపై వైద్య ఆరోగ్య, పోలీస్ శాఖల అధికారులతో కలెక్టరేట్ సమీకృత కార్యాలయాల సముదాయంలో మంగళవారం ఆమె సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. పీసీ-పీఎన్ డీటీ ( పి సి- పి ఎన్ డి టి) చట్టానికి సంబంధించి జిల్లా అడ్వైజరీ కమిటీ సమావేశాలను క్రమం తప్పకుండా నిర్వహించాలని సూచించారు. భ్రూణ హత్యల వల్ల సమాజంలో లింగ నిష్పత్తి తీవ్రంగా దెబ్బతింటుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఆడ, మగ పిల్లలిద్దరూ సమానమేనని స్పష్టం చేస్తూ.. ఈ అంశంపై వైద్య ఆరోగ్య, సంక్షేమ శాఖలతో పాటు స్వచ్ఛంద సంస్థలు సంయుక్తంగా ప్రజల్లో అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు. స్కానింగ్ కేంద్రాల నిర్వహణలో నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టప్రకారం కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ( డీఎంహెచ్వో) డాక్టర్ ఏంజెలా ఆల్ఫ్రెడ్, డిప్యూటీ డీఎంహెచ్ఓ నాగేంద్రబాబు, ఎన్జీఓ ప్రతినిధి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు

## వరసిద్ధి వినాయక యూత్ కమిటీ ఆధ్వర్యంలో మహా అన్నదానం



మన తెలుగు ప్రజా ప్రతినిధి దినపత్రిక: సెప్టెంబర్ 22, గుర్రంపోడు:నల్గొండజిల్లా గుర్రంపోడు మండలంశాకాజిపురం (చింతగూడెం) గ్రామంలో వరసిద్ధి వినాయక యూత్ కమిటీ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. గ్రామ సర్పంచ్, గుర్రంపోడు మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు గంగలి కృష్ణ చేతుల మీదుగా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా గ్రామానికి చెందిన పెద్దలు, యువత, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని వినాయకుడిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.అన్నదాన కార్యక్రమం అనంతరం వినాయకుడి సన్నిధిలో భజన బృందం సభ్యులు భక్తి గీతాలు, భజన కార్యక్రమాలను నిర్వహించారు. దీంతో ఆలయ ప్రాంగణం భక్తి వాతావరణంతో సందడిగా మారింది. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువత, యూత్ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

# అంబేద్కర్‌ను అవమానించే వ్యాఖ్యలు తగవు

## హమారా ప్రసాద్‌పై చర్యలు తీసుకోవాలని జాతీయ మాల మహానాడు డిమాండ్



మన ప్రజా ప్రతినిధి అక్బర్ పేట భూంపల్లి మండల్ సిద్దిపేట జిల్లా :భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్‌ను అవమానించేలా వ్యాఖ్యలు చేసిన హమారా ప్రసాద్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని జాతీయ మాల మహానాడు తెలంగాణ రాష్ట్ర పొలిట్ బ్యూరో చేర్మెన్ ర్యాకం శ్రీరాములు డిమాండ్ చేశారు. శ్రీరాములు మాట్లాడుతూ.. అంబేద్కర్ వంటి మహనీయుడిని కల్పితమైన వ్యక్తి'గా పేర్కొనడం సిగ్గుచేటని వారు అన్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ భారత రాజ్యాంగ నిర్మాతగా దేశ చరిత్రలో చెరగని ముద్ర వేశారని పేర్కొన్నారు. సామాజిక వివక్ష, అంటరానితనం, అసమానతలకు వ్యతిరేకంగా ఆయన చేసిన పోరాటం దేశ ప్రజలకు స్ఫూర్తిదాయకమన్నారు అణగారిన వర్గాల హక్కుల కోసం అంబేద్కర్ చేసిన కృషి ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిందని తెలిపారు.అంబేద్కర్‌ను ప్రపంచ మేధావిగా పలువురు గుర్తిస్తుంటే, కొంతమంది రాజకీయ ప్రయోజనాల కోసం ఆయనపై అనుచిత వ్యాఖ్యలు చేయడం బాధాకరమని అన్నారు. అంబేద్కర్ చరిత్రను ఆయన ఆలోచనా విధానాన్ని వక్రీకరించే ప్రయత్నాలను సహించబోమని హెచ్చరించారు.అంబేద్కర్‌ను కల్పితమైన వ్యక్తి'గా పేర్కొన్న వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకోవాలని, సంబంధిత వ్యక్తిపై తగిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఇలాంటి వ్యాఖ్యలు సమాజంలో ఉద్రిక్తతలకు దారితీసే అవకాశం ఉన్నందున బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు.అంబేద్కర్ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన రాజ్యాంగ విలువలను కాపాడాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని మాల మహానాడు నాయకులు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా మాలమల నాయకులు మండల యాదగిరి దారా స్వామి మద్దెల చంద్రం జీడిపల్లి శ్రీనివాస్ జీడిపల్లి సురేష్ ఎలకపల్లి స్వామి జీడిపల్లి భాస్కర్ ఉత్తమ్ మహేష్ తదితరులు పాల్గొన్నారు

## అనారోగ్యంతో చికిత్స పొందుతున్న సత్యనారాయణను పరామర్శించిన

## రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ గౌరవ శ్రీ.బక్కి వెంకటయ్య గారు



మన ప్రజా ప్రతినిధి సికింద్రాబాద్: దుబ్బాక బీఆర్ఎస్ పార్టీ నాయకులు, భూంపల్లి గ్రామ వాస్తవ్యులు పాపని సురేష్ గారి తండ్రి శ్రీ సత్యనారాయణ గారు అనారోగ్యంతో సికింద్రాబాద్‌లోని యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ గౌరవ శ్రీ బక్కి వెంకటయ్య గారు యశోద ఆసుపత్రికి వెళ్లి సత్యనారాయణ గారిని పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు.అనంతరం ఆసుపత్రి వైద్యులతో చైర్మన్ వెంకటయ్య గారు మాట్లాడి, సత్యనారాయణ గారికి అవసరమైన మెరుగైన వైద్యం అందించాలని కోరారు. వైద్యులు అందిస్తున్న చికిత్స వివరాలను తెలుసుకుని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా సత్యనారాయణ గారికి చైర్మన్ వెంకటయ్య గారు మనోధైర్యాన్ని కల్పిస్తూ, అధైర్యపడవద్దని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

# గుర్రంపోడులో ఘనంగా గణనాథుని పూజలు

# పాల్గొన్న బిఆర్ఎస్ మైనార్టీ నాయకులు షేక్ సయ్యద్ బాబా



మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక :సెప్టెంబర్ 22, గుర్రంపోడు :గుర్రంపోడుమండల కేంద్రంలోని బీసీ కాలనీ ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని ఏర్పాటు చేసిన గణపతి మండపాన్ని మంగళవారం బిఆర్ఎస్ పార్టీ మైనార్టీ నాయకులు షేక్ సయ్యద్ బాబా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థప్రసాదాలను స్వీకరించారు. అనంతరం షేక్ సయ్యద్ బాబా మాట్లాడుతూ.. సమాజంలో భిన్నత్వంలో ఏకత్వానికి ఇటువంటి ఉత్సవాలు ప్రతీకలని కొనియాడారు. మతసామరస్యంతో అందరూ కలిసిమెలిసి పండుగలను జరుపుకోవడం అభినందనీయమన్నారు. ఈ నియోజకవర్గ ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేస్తూ, స్వామివారి కృపతో అందరికీ ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు కలగాలని ఆయన ప్రార్థించారు. యువత ఇలాంటి ఆధ్యాత్మిక మరియు సామాజిక కార్యక్రమాల్లో ముందుండటం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ యూత్ కమిటీ సభ్యులు, కాలనీ పెద్దలు, స్థానిక బిఆర్ఎస్ నాయకులు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## శంభాజీ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం లో ముఖ్యఅతిథిగా

## మల్కాజ్గిరి మెజిస్ట్రేట్ హారిక గౌడ్ చందు దంపతులు ప్రత్యేక పూజలు పాల్గొన్నారు



(ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక టేక్మాల్):9వ రోజు గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని అన్నదాన కార్యక్రమాన్ని శంబాజీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో విచ్చేసి అన్నప్రదర్శదాన్ని స్వీకరించారు కావున ప్రతి సంవత్సరం లాగా ఈ సంవత్సరం కూడా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గల్లి పెద్దలు యువకులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది గ్రామ సర్పంచ్ సుధాకర్ , ఉప సర్పంచ్ మేకల కాడిశంకరయ్య, దుర్గేష్, పాపయ్య, ప్రశాంత్, టేక్మాల్ ఎస్సై అరవింద్ కుమార్, వీరయ్య, సంగమేశ్వర్, రాకేష్, నరసింహ, అనిల్, సంతు, సోమయ్య, రమేష్, లక్ష్మణ్, గణేష్, రాములు, విట్టల్, సంగయ్య, తదితరు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## సూరారం గ్రామంలో పచ్చదనం స్వచ్ఛమైన గాలి ప్రాథమిక పాఠశాలలో



సదాశివపేట సెప్టెంబర్ 22 (మన ప్రజా ప్రతినిధి ) :పిల్లలకు మొక్కలు ప్రాముఖ్యత అవి మనకు అందించే ఆక్సిజన్ నీడ మరియు పండ్ల గురించి చిన్నప్పుడే అవగాహన మొక్కలను నాటే దానికి ప్రతిరోజు నీళ్ళు పోసి పెంచడం ద్వారా పిల్లలు ప్రకృతి పట్ల ప్రేమ బాధ్యత పెరుగుతాయి చెట్టు నాడడం వల్ల ఎండ తీవ్రత తగ్గి పాఠశాల వాతావరణం చల్లగా ఉంటుంది పిల్లలు ఆరోగ్యంగా ఆడుకోవడానికి చదువుకోవడానికి ఇది విద్యార్థులకు స్వచ్ఛమైన గాలిని అందిస్తుంది ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సెక్రటరీ శిరీష సర్పంచ్ మగ్గం పటేల్ ఉప సర్పంచ్ హైమద్ వార్డు సభ్యులు టేకురు లక్ష్మయ్య సురేష్ ప్రధానోపాధ్యాయులు శివ శంకర్ సార్ ఉపాధ్యాయ బాలరాజ్ సిరాజ్ అహ్మద్